వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల
ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో
రిపోర్టింగ్- డీటీపీ- ప్రింటింగ్- వీడియో
ఫిల్మింగ్- సేవ్ ఎడిటింగ్- మార్కెటింగ్-
అడ్వర్టైజింగ్‌లలో ఉచితి
శిక్షణ కారకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 128 విశాఖపట్నం, 28 ఫిబ్రవరి 2023 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

రూ.3,600 కోట్లకు పైగా విలువైన అనేకలభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం

విజయవాడ, (పీఐబీ): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇవాళ కర్ణాటకలోని శివమొగ్గలో రూ.3,600 కోట్లకుపైగా విలువైన అనేక అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. అలాగే శివమొగ్గ విమానాశ్రయాన్ని ప్రారంభించి, అక్కడి సదుపాయాలను పరిశీలించారు. దీంతోపాటు శివమొగ్గలో రెండు రైల్వే ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. ఇందులో శివమొగ్గ- షికారిపుర-రాణేబెన్నూరు కొత్త రైలుమార్గం, కోటగంగూరు రైల్వే కోచ్ డిపో ఉన్నాయి. అంతేకాకుండా రూ.215 కోట్లకుపైగా వ్యయంతో నిర్మించే బహుళ రహదారి అభివృద్ధి ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేశారు. వీటితోపాటు జల్ జీవన్ మిషన్ కింద రూ.950 కోట్లకుపైగా వ్యయంతో చేపట్టే పలు గ్రామీణ పథకాల ప్రారంభోత్సవం, శంకుస్థాపన కూడా చేశారు. అటుపైన శివమొగ్గ నగరంలో రూ.895 కోట్లతో చేపట్టిన 44 స్మార్ట్ సిటీ ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ప్రధానమంత్రి ప్రసంగిస్తూ... ఒకే భారతం-శ్రేష్ఠ భారతంపై అంకిత భావాని నేటికీ సజీవంగా ఉంచిన ప్రముఖ జాతీయ కవి కువెంపు పుట్టిన గడ్డను శిరసాభివందనం చేస్తున్నానని ప్రకటించారు. శివమొగ్గలో కొత్త విమానాశ్రయం ప్రారంభించడాన్ని ప్రస్తావిస్తూ- దీర్ఘకాలం ఎదురుచూసిన తర్వాత పౌరుల అవసరాలు నేడు నెరవేరుతున్నాయని వ్యాఖ్యానించారు. విమానాశ్రయాన్ని ఎంతో సుందరంగా, అద్భుతంగా నిర్మించడంపై వ్యాఖ్యానిస్తూ కర్ణాటక సంప్రదాయాలు, సాంకేతికత సమ్మేళనానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. ఇది కేవలం విమానాశ్రయం కాదని, యువత కలలకు రెక్కలు తొడిగే కార్యక్రమమని చెప్పారు. ఇవాళ శంకుస్థాపన చేసిన 'ఇంటింటికీ కొళాయి నీరు' ప్రాజెక్టులు నవ రోడ్డు, రైలు ప్రాజెక్టుల గురించి కూడా ఆయన ప్రస్తావించారు. ఈ ప్రాజెక్టుల ప్రయోజనాలు పొందనున్న జిల్లాల పౌరులకు అభినందనలు తెలిపారు.

అనంతరం బి.ఎస్.యడ్యూరప్ప జన్మదినం సందర్భంగా ప్రధానమంత్రి ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రజా జీవితంలో ఆయన కృషిని గుర్తు చేసుకున్నారు. శాసనసభలో ఇటీవల ఆయన చేసిన ప్రసంగం ప్రజాజీవితంలో ఉన్న ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిస్తుందన్నారు. బి.ఎస్. యడ్యూరప్పకు గౌరవ సూచకంగా మొబైల్ ఫోన్ ఫ్లాష్‌లైట్లను పైకెత్తి చూపాలని, ప్రధాని సూచించగా- ఆ మేరకు తమ సీనియర్ నేతపై ప్రేమాభిమానాలు కురిపిస్తూ ప్రేక్షకులు, ప్రజలు భారీగా స్పందించారు. కర్ణాటక రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతున్నదని ప్రధానమంత్రి అన్నారు. రైల్వే, రహదారి, విమాన-'ఇ' (డిజిటల్ సంధానం) మార్గాల ముందడుగుతో కర్ణాటక ప్రగతికి బాటలు పడ్డాయని ప్రధాని పేర్కొన్నారు. కర్ణాటక ప్రగతి రథాన్ని ద్వంద్వచోదక ప్రభుత్వం ముందుకు నడిపిస్తున్నదని ఆయన అభివర్ణించారు. రాష్ట్రంలో గ్రామాల నుంచి 2-3 అంచెల్లోని నగరాల దాకా విస్తృత ప్రగతిని ప్రధాని ప్రముఖంగా ప్రస్తావించారు. లోగడ నగరాలు కేంద్రంగా అభివృద్ధిని దృష్టి పెట్టేవారని, నేడు రెండు ఇంజన్ల ప్రభుత్వం అందుకు భిన్నంగా ప్రగతి రథాన్ని నడిపిస్తున్నదని ఆయన వివరించారు. "ఈ విధమైన ఆలోచన విధానికి శివమొగ్గ అభివృద్ధే నిదర్శనం" అని ప్రధాని ఉదాహరించారు.

దేశంలో విమానయానంపై ఎన్నడూ లేనంత ఉత్సాహం పొంగుతున్న నేపథ్యంలో శివమొగ్గలో విమానాశ్రయం ప్రారంభమైందని ప్రధానమంత్రి పునరుద్ఘాటించారు. ప్రపంచంలోనే అత్యంత భారీ ప్రయాణ విమానం కొనుగోలుకు ఎయిరిండియా

(మిగతా 2లో)

వైసిపి విజయానికి కార్యకర్తలు కంకణబద్ధులు కావాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వచ్చే ఎన్నికల్లో వైసిపిని ఘనమైన మెజార్టీతో విజయం ఇందుకు కార్యకర్తలు కంకణబద్ధులు కావాలని ఉమ్మడి విశాఖ జిల్లాలో రీజనల్ కోఆర్డినేటర్, తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై వి సుబ్బారెడ్డి పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి జరుగుతున్న ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా పోటీలో ఉన్న సీతంరాజు సుధాకర్ కు మద్దతుగా అనకాపల్లి నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో స్థానిక పెంటకోట కన్వెన్షన్ హాల్లో సోమవారం ఏర్పాటు చేసిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే నెల 13వ తేదీన జగనన్నను ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి విజయానికి , అలాగే 2024లో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో వైసిపిని గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నాలుగు సంవత్సరాలుగా సంక్షేమ పథకాలను అన్ని వర్గాల వారికి అంద జేస్తున్నారని చెప్పారు. అర్హత ఉండి, పథకాలు అందని వారిని గుర్తించి వారికి కూడా లబ్ధి అందేలా చేస్తామని సుబ్బారెడ్డి చెప్పారు. రాష్ట్రాన్ని సంక్షేమ,అభివృద్ధి పథంలో నడిపిస్తున్న జగన్మోహన్ రెడ్డిపై ప్రతిపక్ష పార్టీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని అవి అనత్యాలని ప్రజలకు తెలియ జేయవలసిన బాధ్యత పార్టీ శ్రేణులకు, కన్వీనర్లకు, గృహ సారథులకు ఉందని ఆయన చెప్పారు. సంక్షేమ పథకాల గురించి కన్వీనర్లు, గృహసారథులు ఇంటింటికీ వెళ్లి వివరించాలని ఆయన కోరారు. వైసిపి తిరిగి అధికారంలోకి రాకపోతే పథకాలన్నీ నిలిచిపోతాయని ఆయన అన్నారు. విశాఖను పరిపాలన రాజధానిగా చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని, దీనివలన ఉత్తరాంధ్ర విశేష అభివృద్ధి సాధించడానికి అవకాశం ఉంటుందని సుబ్బారెడ్డి సూచించారు.

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ గడచిన నాలుగు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి పార్టీ కన్వినర్లు గృహ సారథులు ఇంటికి వెళ్లి వివరించాలని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అనకాపల్లి నియోజకవర్గంలో 4,711ఓట్లు ఉన్నాయని చెప్పారు. ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ కు అనకాపల్లి నియోజక వర్గంలో నుంచి అత్యధిక ఓట్లు లభించే విధంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. మార్చి 18వ తేదీ నుంచి సచివాలయ కన్వీనర్లకు, గృహసారథులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తామని ఆయన చెప్పారు. ఈ ఎన్నికలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని అందువల్ల పార్టీ శ్రేణులు సుధాకర్ విజయానికి కష్టపడి పని చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనకాపల్లి నూకాంబిక అమ్మవారి దేవాలయ అభివృద్ధికి తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా టిటిడి వైస్ చైర్మన్ సుబ్బారెడ్డి మూడు కోట్ల రూపాయలు

(మిగతా 2లో)

మాజీ మంత్రి నారాయణ కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశం

ఏపీలో గతేడాది చోటు చేసుకున్న పదో తరగతి ప్రశ్నపత్రాల లీక్ కేసులో మాజీ మంత్రి నారాయణకు ఇవాళ సుప్రీంకోర్టు కాస్త ఊరటనిచ్చింది. గతంలో ఆయనపై దాఖలైన కేసులో బెయిల్ రద్దు చేయాలని హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో సమగ్రంగా విచారణ జరిపిన సుప్రీంకోర్టు తిరిగి సెషన్స్ కోర్టు విచారణకు ఆదేశించింది. దీనిపై అభ్యంతరాలు ఉంటే హైకోర్టును కూడా ఆశ్రయించవచ్చని సుప్రీం తెలిపింది.

గతేడాది టెన్త్ పేపర్ లీక్ కేసులో చిత్తూరు పోలీసులు తొలిసారి నారాయణను అరెస్టు చేశారు. హైదరాబాద్ లో అరెస్టు చేసి చిత్తూరు కోర్టుకు తీసుకొచ్చి హాజరుపరిచారు. అయితే చిత్తూరు కోర్టు నారాయణ వాదన పరిగణనలోకి తీసుకుని ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. దీనిపై పోలీసులు హైకోర్టుకు వెళ్లారు. అక్కడ నారాయణ బెయిల్ ను రద్దు చేయడం ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. స్థానిక కోర్టులో మరోసారి విచారణకు ఇచ్చిన ఆదేశాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అలాగే మరో ట్విస్ట్ కూడా ఇచ్చింది.

నారాయణ కేసుపై సెషన్స్ కోర్టు మెరిట్ ఆధారంగా విచారణ జరపాలని కూడా సుప్రీంకోర్టు ఆదేశాల్లో పేర్కొంది. అలాగే సెషన్స్ కోర్టు తీర్పులో అభ్యంతరాలు ఉంటే వారం రోజుల్లో హైకోర్టును ఆశ్రయించే అవకాశం

(మిగతా 2లో)

ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరగాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరగాలని శాసన మండలి ఎన్నికల పరిశీలకులు సిద్ధార్థ్ జైన్ సూక్ష్మ పరిశీలకులకు చెప్పారు. ఏఎంఆర్‌వి చిల్డ్రన్స్ ఎరీనాలో పట్టభద్రుల శాసన మండలి నియోజకవర్గం ఎన్నికలకు సంబంధించి సూక్ష్మ పరిశీలకుల శిక్షణలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు చేయాలని స్పష్టం చేశారు. 48 గంటలు ముందు ప్రచారం ముగించాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ ఎలా జరుగుతోందో పరిశీలించాలని పేర్కొన్నారు. పోలింగ్ సిబ్బంది పోలింగ్ ఏ విధంగా చేస్తున్నది సూక్ష్మ పరిశీలకులు పరిశీలించాలన్నారు. వెబ్ కాస్టింగ్, ఫొటోగ్రఫీలను పరిశీలించాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వెబ్ కాస్టింగ్, ఫొటోగ్రఫీ ఉంటుందన్నారు. సూక్ష్మ పరిశీలకులు చేయాల్సిన విధులపై సూక్ష్మ పరిశీలకులను అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సిబ్బంది, పోలింగ్ ఏజంట్లు, ఓటరు మాత్రమే ఉండాలన్నారు. ఓటరు విభిన్న ప్రతిభావంతులైతే ప్రిసైడింగ్ ఆఫీసర్ అనుమతితోనే "అటెండెంటు" రావాలని వివరించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి ప్రలోభాలు జరుగకుండా చూడాలని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల లోపల ఎవరు ఉండకుండా ఎన్నికల నియమావళి తప్పక పాటించాలన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే అడిగి తెలుసుకోవాలని చెప్పారు. పోలింగ్ ముగిసిన సమయానికి ఎంత మంది వరుసలో ఉన్నది చూసుకుని ప్రిసైడింగ్ ఆఫీసర్ టోకెన్లు అందజేస్తారన్నారు. జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జున మాట్లాడుతూ సూక్ష్మ పరిశీలకులు ఎన్నికల నియమావళిని అమలు చేయాలని చెప్పారు. సూక్ష్మ పరిశీలకుల నుండి సందేహాలను ఆయన నివృత్తి చేశారు. వీలు సూచనలు తెలియజేశారు.

ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్, సూక్ష్మ పరిశీలకులు, తదితరులు పాల్గొన్నారు.

స్పందన అర్జీలను సత్వరంగా పరిష్కరించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. శ్రీనివాసమూర్తి అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో స్పందన దరఖాస్తుల పరిష్కారం పై అధికారులతో దీఆర్వో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగులో ఉన్న పిటిషన్లు వెంటనే పరిష్కరించాలన్నారు. స్పందనలో వచ్చిన ఏ ఒక్క అర్జీ రీఓపెన్ కాకుండా అయా శాఖ అధికారులు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా స్థాయి అధికారులు అందరూ ఆయా శాఖల వారి స్పందనలో వచ్చిన అర్జీలను వారం చివర రోజున తప్పనిసరిగా పరిష్కారం చూపాలని అన్నారు ప్రతిరోజు, అర్జీ వచ్చిన 24 గంటల లోపు వెబ్ సైట్

(మిగతా 2లో)

చిన్న పత్రికలకు ప్రభుత్వం ఆదుకోవాలి: ఏపిజేయు

చలాది పూర్ణచంద్రరావు, జాలే వాసుదేవ నాయుడు

విజయవాడ: గత కొన్ని నెలలుగా ప్రతినిత్యం వివిధ పత్రికల్లో వివిధ ప్రదేశాలనుండి కొందరు పాత్రికేయుల ముసుగులో చేస్తున్న అసాంఘిక కార్యక్రమాలపై వస్తున్న వార్తలు నిజమైన పాత్రికేయమే వృత్తిగా వున్న జర్నలిస్టులకు ఆందోళన కలిగిస్తోంది. దీనికి కారణం అసంఖ్యాకంగా పెరిగిన పత్రికలు, అసలు రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో అసలు టెలికాస్ట్ కాని శాటిలైట్ ఛానెళ్ల పేర్లతో వచ్చే కొందరు పాత్రికేయులు చేసే జులుం, హడావిడి, బెదిరింపు దొరణులు చెప్పు మీరి పోయాయనే విషయం కూడా ఆందోళన కలిగిస్తోందని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు యూనియన్ ఫౌండర్ ప్రధాన కార్యదర్శి, ఆల్ ఇండియా న్యూస్ పేపర్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఏ ఐ ఎన్ ఎఫ్) జాతీయ ఉపాధ్యక్షుడు చలాది పూర్ణచంద్ర రావు, ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జాలే వాసు దేవ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమీషనర్ కి రాసిన

నెలకు 5 వేల విలువైన ప్రకటనలు, పత్రికకు 5 అక్రిడేషన్లు ఇవ్వాలి

లేఖలో పేర్కొన్నారు.ఈ మేరకు ఆ లేఖ వివరాలని సోమవారం విజయవాడ లో విడుదల చేసిన ప్రకటనలో వారు పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వం

ఇప్పటికే జి. ఒ 142 ద్వారా కొంతవరకు జర్నలిజంలో విపరీతమైన ధోరణులకు అడ్డుకట్ట వెయ్యటంలో ప్రభుత్వం చూపిన చొరవ ప్రశంసనీయమని, అయితే ప్రస్తుతం ఆ జి. ఒ ని సవరించటం లేదా కొత్త జి. ఒ తీసుకు వచ్చే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు తెలియ వచ్చిందన్నారు.

సవరించనున్న ఆ జి. ఒ లో యాజమాన్యం అక్రిడిటేషన్ కోసం ఇచ్చే లెటర్ నిబద్ధత, అలాగే కొందరు అసాంఘిక శక్తులు నకిలీ లెటర్లు లేదా దొడ్డి మార్గంలో లెటర్లు తెచ్చి తలేకగా ఈ రంగంలోకి ప్రవేశిస్తున్నందున అక్రిడిటేషన్లు జారీ చేసే ముందు వారి వారి ప్రవర్తనపై పోలిస్ యాన్సిడెంట్స్ రిపోర్ట్ తీసుకోవాలని వారు కమీషనర్ ని ఆ లేఖలో కోరారు.దీనిద్వారా మేలైన జర్నలిజం పునరుద్ధరించ బడుతుందని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.

ముఖ్యంగా ఎంతో అనుభవం కలిగిన సీనియర్ పాత్రికేయులు అనేక కష్ట నష్టాలకు ఓర్చి పత్రికలు క్రమం తప్పకుండా ప్రచురిస్తున్నారని , అలాంటి వారికి నెలకు కనీసం 5 వేల రూపాయల విలువైన ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వాలని వారు కోరారు.అలాగే చిన్న మధ్య తరహా పత్రికలకు,న్యూస్ ఏజెన్సీ లకు జ ఎస్ టి సర్టిఫికెట్ మినహాయింపు ,అలాగే వాటికి కనీసం 4 లేక 5 అక్రిడేషన్లు కొత్త జి. ఒ లో అర్హతలు ఉన్నవాటికి జారీ చేసేందుకు అదేవిధివ్వగలరని కోరారు . అలాగే ప్రభుత్వ రంగంలోని ఏపి ఫైబర్ నెట్ ని ప్రభుత్వానికి పెద్ద మొత్తం డిపాజిట్ చేసి కూడా అనేక కష్ట నష్టాలకు గురై నిర్వహిస్తున్నారని అక్రిడేషన్లు జారీ చెయ్యటం లేదన్న విషయంలో చర్యలు తీసుకోవాలని కూడా ఆ లేఖలో కోరారు.

రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి పథకాలు, సంక్షేమ పథకాలు వివరంగా వ్యాసాలు రాసి ప్రజల్లోకి తీసుకు వెళుతున్న ఫ్రీలాన్స్ జర్నలిస్టుల విషయం స్వీకారణకు రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించాలిసి ఉన్నందున, అలాంటి వారు అతికొద్ది మంది మాత్రమే వున్న ఫ్రీలాన్స్ జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా ప్రయాణించేందుకు ఆర్టీసీ నడిపే మొత్తం అన్ని తరహా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేసే విధంగా బస్ పాస్ లు మంజూరుకు ప్రభుత్వం కొత్త జి.ఓ లేదా మార్పులు చేసే 142 లో చేర్పించాలన్నారు.తద్వారా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ తదితర పథకాలను రాసేందుకు వీలు కల్పించాలని వారు కోరారు.

ఎప్పటి నుండో పెండింగ్ లో వున్న జర్నలిస్టులకు, నాన్ జర్నలిస్ట్ లకు ఇళ్ల స్థలాలు, రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం ప్రవేశపెట్టి ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ వై ఎస్ జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రభుత్వం జర్నలిస్ట్ ల సంక్షేమ ప్రభుత్వంగా జర్నలిస్టుల మనసులో నిలిచిపోవాలని ఆశిస్తున్నట్లు పూర్ణచంద్ర రావు, వాసుదేవ నాయుడు లు ఆ లేఖలో కోరారు.

సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తం గా ఉండాలి

పార్వతీపురం,బలిజిపేట, (విశాఖ సమాచారమ్): ఆరోగ్య పట్ల అవగాహన మరియు ముందస్తు జాగ్రత్తలు వలన వ్యాధులను దూరం చేయవచ్చని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డి ఐ ఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు అన్నారు. ఈ మేరకు అజ్జాడ గ్రామంలో వైద్య సిబ్బంది నిర్వహించిన ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమంలో బాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం ఆయన సందర్శించి విద్యార్థులకు పలు ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు దరిచేరకుండా ముందస్తుగా ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. వేసవి కాలంలో డీహైడ్రేషన్ , వడదెబ్బ కు గురికాకుండా నీరు , మజ్జిగ , నిమ్మరసం తరచుగా తీసుకోవాలని , అదేవిధంగా ఒ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఆరోగ్య కేంద్రాల్లోని , 104 వాహనాల్లో ను

అందుబాటులో ఉన్నాయన్నారు. ఉంచుకోవాలని , వీలైనంత వరకు చల్లని ఎప్పటికప్పుడు అందుబాటులో త్రాగు నీరు ప్రదేశాల్లో ఉండాలన్నారు. అదేవిధంగా కొంత మంది విద్యార్థులకు ఆరోగ్య పరిశీలన చేసి అవసరమైన సూచనలు చేశారు. వైద్య సిబ్బంది చే హీమోగ్లోబిన్ పరీక్షలు చేయించారు. రక్త హీనత ను గుర్తించే లక్షణాలను వివరించి పీట నివారణకు జరన్ ఫొలిక్ యాసిడ్ మాత్రలు , పోషకాహారం యొక్క ఆవశ్యకతను డాక్టర్ జగన్మోహనరావు వివరించి అవగాహన కల్పించారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమానికి సంబంధించిన రోగుల ఆరోగ్య తనిఖీలు , పరీక్షల రికార్డులను ఆయన పరిశీలించారు. హై రిస్క్ గర్భిణి లను , కదలలేని స్థితిలో ఉన్న రోగుల ను ఎప్పటికప్పుడు గృహ సందర్శన చేసి ఆరోగ్య పర్యవేక్షణ చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి జ . శేఖర్ , ప్రధానోపాధ్యాయులు జి. అరుంధతి , వైద్య సిబ్బంది , 104 సిబ్బంది , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పంచాంగం

మంగళవారం 28 -02-2023
శుభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం శిశిర రుతువు
ఫాల్గుణ మాసం

తిథి : శు. నవమి తె. 06.19
నక్షత్రం : రోహిణి ఉ. 10.19
వర్జ్యం : సా. 04.19 ల 06.01 వ

సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607

డైట్ విద్యార్థుల ప్రతిభ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ 3వ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు టెంపరేచర్ పెరగగానే చార్జర్ ఆఫ్ చేసే పరికరాన్ని రూపొందించారు. ప్రస్తుత కాలంలో పెట్రోల్ డీజల్ ధరలు ఎక్కువగా ఉన్నాయి దాని వలన ప్రజలు ఎలక్ట్రిక్ స్కూటర్ కొనడానికి ముందుకు వస్తున్నారు. కానీ కొన్ని ఎలక్ట్రిక్ స్కూటర్ లు ఛార్జింగ్ పెట్టే మర్చిపోవడం వలన ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరుగుతున్నాయి.ఈ సమస్యకు పరిష్కారం చూపాలి అనకాపల్లి జిల్లా దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజ కళాశాలలో 3వ సంవత్సరం ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ చదువుతున్న ఎరుకల శ్రీరామ్, సాయికుమార్, ఆడారి యశ్వంత్ ని, కాంట్రీగుల సంజన, కొణతాల దివ్యశ్రీ పరికరం ద్వారా ఛార్జింగ్ పెట్టే మర్చిపోయిన ఆటోమేటిక్ గా ఛార్జర్ ఆఫ్ చేస్తుందని విద్యార్థులు తెలిపారు.దీనికి వాడిన పరికరాలు 1. పవర్ సప్లై 2. టెంపరేచర్ సెన్సార్ 3. ఫ్యాన్ 4. బజర్ 5. రెలే మొద్యుల్, వాడినట్లు తెలిపారు. పనిచేసే విధానం-ఎలక్ట్రిక్ స్కూటర్ బ్యాటరి కి టెంపరేచర్ సెన్సార్ కనెక్ట్ చేయడం వల్ల బ్యాటరీ లో ఉష్ణోగ్రత పెరుగగనే బ్యాటరి కి అమార్చిన కూలింగ్ ఫ్యాన్ ద్వారా బ్యాటరి ఉష్ణోగ్రత తగ్గి ఛార్జర్ కి కనెక్ట్ చేసిన పవర్ సప్లై ఆగిపోయి బ్యాటరి ఉష్ణోగ్రత తగ్గుతుంది. బీట్ సౌండ్ వచ్చి మనల్ని అలెర్ట్ చేస్తుందని ప్రాజెక్ట్ గైడ్ హెచ్ ఓ డి డాక్టర్. పి పూర్ణ ప్రియ తెలిపారు. ప్రాజెక్ట్ ఇంజనీర్ భమిడిపాటి శేషగిరి రావు ఆర్థరవ్యం లో ప్రాజెక్ట్ చేసినట్లు విద్యార్థులు తెలిపారు.కళాశాల చైర్మన్ శ్రీ దాడి రత్నాకర్, ప్రిన్సిపాల్ డాక్టర్.సి. హెచ్. నరసింహం, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. ఆర్.వైకుంఠ రావు, విద్యార్థులను ప్రశంసించారు.ఈ ప్రాజెక్ట్ చెయ్యడానికి 1500/- రూపాయలు ఖర్చు చేసినట్లు విద్యార్థినులు తెలిపారు.

నేరేడు బంధ విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందజేత

రావికమతం, (విశాఖ సమాచారమ్): పాడేరు ఐటిడిఏ అధికారి పి ఓ గోపాలకృష్ణ ఈ నెల రెండు నా రావికమతం, జి. మాడుగుల మండలాల అధికారులతో కలిసి గ్రామాన్ని సందర్శించగా అక్కడి గిరిజనులు అంతా పాఠశాల అంగన్వాడి సేవలు రహదారి సదుపాయం ఓటు హక్కు ఉపాధి పనులు కల్పించాలని కోరారు. కొద్ది సేపటికి పాఠశాల నుంచి నడిచి వస్తున్న విద్యార్థులతో మాట్లాడి జగనన్న విద్యా కానుక కింద స్కూల్ బ్యాగులు బూట్లు ఇస్తున్నారా అని అడగ్గా ఇవ్వట్లేదని విద్యార్థులు చెప్పడంతో వారం రోజుల్లో వాటిని అందజేయాలని ఎంపీడీవోను ఆదేశించారు దీనిపై స్పందించిన అధికారులు

9 మంది విద్యార్థులకు శనివారం స్కూల్ బ్యాగులు అందజేశారు. ఈ సందర్భంగా పీఓ కు ఆదివాసులు కిల్లో పిట్ట దొర,సివిఎం నాయకుడు గొవిందరావు తదితరులు ధన్యవాదాలు తెలిపారు.

(మొదటి పేజీ తరువాయిలు)

రూ.3,600 కోట్లకు పైగా విలువైన

అనేకఅభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం

ఇటీవలే ఒప్పందం కుదుర్చుకున్నదని ఆయన తెలిపారు. కాగా, 2014లో కాంగ్రెస్ పాలన సమయాన ఎయిరిండియా గురించి ఎవ్వరూ ప్రతికూల ప్రస్తావనే వచ్చేదని గుర్తుచేశారు. అలాగే అనేక కుంభకోణాలకు అడ్డాకి ప్రతీకగా ఉండేదని, నష్టదాయక వ్యాపార వ్యూహానికి మచ్చతునకలలా భావించబడేదని పేర్కొన్నారు. అదే ఎయిరిండియా ఇవాళ, విజయ శిఖరాలకు చేరుతున్న నవ భారత సామర్థ్యానికి ప్రతీకగా మారిందని చెప్పారు. భారత వైమానిక మార్కెట్ విస్తరణను ప్రస్తావిస్తూ- సమీప భవిష్యత్తులోనే దేశానికి వేలాది విమానాల అవసరం కాగలవని, వాటిని నడిపించగల యువశక్తి కూడా వేల సంఖ్యలో కావాల్సి ఉంటుందని చెప్పారు. ఇక మనం నేడు విమానాలను దిగుమతి చేసుకుంటున్నప్పటికీ, భారత్‌లో తయారైన విమానాల్లో దేశ పౌరులు ప్రయాణించే రోజు ఎంతోదూరంలో లేదని ప్రధాని వ్యాఖ్యానించారు.

దేశంలో వైమానిక రంగం అనూహ్య విస్తరికి దోహదం చేసిన ప్రభుత్వ విధానాల గురించి ప్రధానమంత్రి వివరించారు. గత ప్రభుత్వాల తరహాలో కాకుండా ప్రస్తుత ప్రభుత్వం చిన్న నగరాల్లో విమానాశ్రయాల నిర్మాణానికి ముందడుగు వేసిందని ఆయన తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన 2014 వరకూ 7 దశాబ్దాల తర్వాత దేశంలో విమానాశ్రయాల సంఖ్య 74 మాత్రమేనని ప్రధాని గుర్తుచేశారు. కానీ, కేవలం గడచిన 9 సంవత్సరాల్లోనే అనేక చిన్న నగరాలను కలుపుతూ మరో 74 విమానాశ్రయాలు నిర్మితమయ్యాయని పేర్కొన్నారు. అలాగే హవాయి చెప్పులు ధరించే సామాన్యులు కూడా హవాయి జహాజ్ (విమానం)లో ప్రయాణించగలగాలనే తన దృక్పథానికి అనుగుణంగా సరసమైన విమాన ప్రయాణం కోసం 'ఉడాన్' పథకం ప్రారంభించడాన్ని ప్రధానమంత్రి గుర్తుచేశారు.

"ప్రకృతి సౌందర్యానికి, సంస్కృతికి, వ్యవసాయానికి పట్టుకొమ్మవంటి శివమొగ్గలో ఇవాళ ప్రారంభించిన కొత్త విమానాశయం ఈ నగరాభివృద్ధికి కొత్త బాటలు వేస్తుంది" అని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. పశ్చిమ కనుమలు, పచ్చదనం, వన్యప్రాణుల అభయారణ్యాలు, నదులు, ప్రసిద్ధ జోగ్ జలపాతం, ఎలిఫెంట్ క్యాంప్, సింహాద్రిలోని సింహాల సఫారీ, అగుంబే పర్వత శ్రేణులకు నిలయమైన మలెనాడు ప్రాంతానికి శివమొగ్గ ముఖద్వారమని ఆయన పేర్కొన్నారు. గంగానదిలో మునకవేయని, తుంగభద్ర నది నీటిని తాగని వారి జీవితం అసమగ్రమేననే నానుడిని ప్రధాని గుర్తుచేశారు. శివమొగ్గ సాంస్కృతిక సంపద గురించి మాట్లాడుతూ- జాతీయ కవి కువెంపుతోపాటు ప్రపంచంలో ఏకైక సజీవ సంస్కృత గ్రామం మట్టూరుహా శివమొగ్గలోని అనేక భక్తివిశ్వాస కేంద్రాలను ప్రధాని ప్రస్తుతించారు. అలాగే స్వాతంత్ర్య సమరంలో ఇస్సూరు గ్రామ పాత్ర ను్గురిని కూడా ఆయన ప్రస్తావించారు.

శివమొగ్గ వ్యవసాయ వైశిష్ట్యాన్ని వివరిస్తూ- దేశంలోని అత్యంత సారవంతమైన ప్రాంతాలలో ఇదొకటని ప్రధానమంత్రి తెలిపారు. ఈ ప్రాంతంలో వివిధ రకాల పంటలు ఆకర్షుకుంటాయని ఆయన అన్నారు. ఈ వ్యవసాయ సంపదకు రెండు ఇంజన్ల ప్రభుత్వం చేపడుతున్న పటిష్ట అనుసంధాన కార్యక్రమాలతో చేయూత లభిస్తుందని పేర్కొన్నారు. ఇక కర్ణాటక విమానాశయం పర్యాటక రంగం ప్రగతికి, ఆర్థిక కార్యకలాపాల వేగానికి, ఉపాధి అవకాశాల సృష్టికి దోహదం చేస్తుందని ప్రధాని అన్నారు. రైలు మార్గం అనుసంధానంతో రైతులకు కొత్త మార్కెట్ల సౌలభ్యం కలుగుతుందని ఆయన చెప్పారు.

శివమొగ్గ - శికారిపుర- రాణిబెన్నూర్ కొత్త మార్గం నిర్మాణం పూర్తి అయితే హవేరి మరియు దావణగెరె జిల్లా లు కూడా లాభపడతాయి అని ప్రధాన మంత్రి స్పష్టంచేశారు. ఈ మార్గం లో ఏ లెవెల్ క్రాసింగ్ ఉండబోదు, దీనిత ఈ మార్గం సురక్షితమైన మార్గం గా మారుతుంది, ఇక్కడ రైళ్లు సాఫీ గా నడవగలుగుతాయి అని ఆయన తెలియ జేశారు.

కొద్దిసేపు నిలచి ఉండే స్టేశన్ గా ఉన్నటువంటి కోటగంగూర్ స్టేశన్ సామర్థ్యం ఒక కొత్త కోచింగ్ టర్మినల్ నిర్మాణం అనంతరం ఊతాన్ని అందుకోగలదు అని ఆయన ప్రముఖం గా ప్రకటించారు. దీనిని ప్రస్తుతం 4 లైన మార్గాలు, 3 ప్లాట్ ఫార్మ్ స్ మరియు ఒక రైల్ వే కోచింగ్ డిపో యుక్తం గా అభివృద్ధిపరచడం జరుగుతోంది అని ఆయన వెల్లడించారు. శివమొగ్గ ఈ ప్రాంతంలో విద్యుత్‌ధన కేంద్రం గా నిలుస్తోంది అని ప్రధాన మంత్రి అంటూ, పెరిగిన సంధానం శివమొగ్గ ను సందర్శించడాన్ని సమీప ప్రాంతాల విద్యార్థుల కు సులభతరం గా మార్చివేస్తుంది అని ప్రధాన మంత్రి అన్నారు.

ఇది ఈ ప్రాంతం లో వ్యాపారానికి మరియు పరిశ్రమల కు కొత్త తలుపులను తెరుస్తుందని కూడా ఆయన తెలిపారు. "మంచి సంధాన సౌకర్యాల తో కూడిన మౌలిక సదుపాయాలు ఈ ప్రాంతం మొత్తంమీద సరికొత్త ఉపాధి అవకాశాల ను సృష్టించనుంది" అని ప్రధాన మంత్రి అన్నారు.

శివమొగ్గ యొక్క మహిళల కు జీవించడం లో సౌలభ్యాన్ని సమకూర్చడం కోసం చేపట్టినటువంటి ఒక పెద్ద ప్రచార ఉద్యమమే జల్ జీవన్ మిశన్ అని ప్రధాన మంత్రి అభివర్ణించారు. జల్ జీవన్ మిశన్ మొదలుపెట్టడాని కంటే ముందు శివమొగ్గ లో 3 లక్షల కుటుంబాల కు గాను 90 వేల కుటుంబాలు మాత్రమే నల్లా నీటి కనెక్ష న్ లను కలిగివున్నాయి అని ప్రస్తుతం డబల్ ఎన్ జిన్ ప్రభుత్వం 1.5 లక్షల కుటుంబాల కు నల్లా నీటి కనెక్ష న్ లను అందించిందని, మొత్తం కుటుంబాల కు ఈ సదుపాయాన్ని అందించేందుకు పనులు కొనసాగుతూ ఉన్నాయని ఆయన తెలిపారు. గడచిన మూడున్నరేళ్ల లో 40 లక్షల మంది నల్లా నీటి కనెక్ష న్ లను అందుకొన్నట్లు చెప్పారు.

"డబల్ ఎన్ జిన్ ప్రభుత్వం గ్రామాల కు, పేద ప్రజలకు, మన మాతృమూర్తులు మరియు మన సోదరీమణుల కు చెందిన ప్రభుత్వం" అని ప్రధాన మంత్రి అన్నారు. టాయిలెట్ లు, గ్యాస్ కనెక్ష న్ ల మరియు నల్లా ల ద్వారా మంచినీటి సరఫరా లను గురించి ప్రధాన మంత్రి ఉదాహరణలు గా చెప్పు, మాతృమూర్తుల మరియు సోదరీమణుల ఇక్కట్లు అస్సింటిని పరిష్కరించడం కోసం ప్రభుత్వం యత్నిస్తోందని పేర్కొన్నారు. ప్రతి ఒక్క కుటుంబానికి గొట్టపు మార్గం ద్వారా నీరు అందేటట్లు చూడడానికి డబల్ ఎన్ జిన్ ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధి తో పాటుపడుతున్నది అని ఆయన స్పష్టంచేశారు.

ఆ తరహా అవకాశం వెతుక్కొంటూ రావడం భారతదేశం యొక్క స్వాతంత్ర్యం చరిత్ర లో ఇదే మొట్టమొదటిసారి మరి భారతదేశం యొక్క వాణి ప్రపంచ రంగస్థలం పైన వినవడుతున్నది అని ఆయన పొక్కిచెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా ఇన్ వెస్టర్ లు భారతదేశం లో పెట్టుబడి పెట్టాలని అనుకొంటున్నారు మరి ఇది కర్నాటక కు , ఇక్కడి యువజనులకు ప్రయోజనాల ను అందిస్తుంది అని ఆయన తెలిపారు. ప్రధాన మంత్రి తన ప్రసంగాన్ని ముగిస్తూ, కర్నాటక ప్రగతి కై ఈ ప్రచార ఉద్యమం మరింత వేగాన్ని పుంజుకొంటుంది అని అందరికి బరోసా ను ఇచ్చారు. "మనం కలసి నడవాల్సివుంది. మనం కలసి ముందుకు పోవలసివుంది" అని అంటూ ప్రధాన మంత్రి తన ప్రసంగాన్ని ముగించారు.

ఈ కార్యక్రమం లో పాలుపంచుకొన్న వారిలో కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ బసవరాజ్ బొమ్మాయి, కర్నాటక పూర్వ ముఖ్యమంత్రి శ్రీ బి.ఎస్. యెడియూరప్ప, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ కేంద్ర మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోశీ తో పాటు కర్నాటక ప్రభుత్వం లో మంత్రులు మరియు ఇతరులు ఉన్నారు.

శివమొగ్గ లో విమానాశ్రయాన్ని ప్రారంభించడం తో దేశవ్యాప్తం గా వాయుమార్గాల అనుసంధానాన్ని మెరుగుపరచేందుకు ప్రధాన మంత్రి ఇస్తున్న ప్రాధాన్యం మరింత ఉత్తేజాన్ని అందుకొంటుంది. ఈ కొత్త విమానాశ్రయాన్ని దాదాపు గా 450 కోట్ల రూపాయల తో నిర్మించడమైంది. ఇందులోని పేసింజర్ టర్మినల్ బిల్డింగు గంట కు 300 మంది ప్రయాణికుల కు ఆశ్రయాన్ని ఇవ్వడమే కాకుండా మల్ నాడు ప్రాంత లోని శివమొగ్గ, తదితర ఇరుగు పొరుగు ప్రాంతాల కు సంధానాన్ని మెరుగుపరుస్తుంది కూడా.

శివమొగ్గ లో రెండు రైల్ వే ప్రాజెక్టుల కు ప్రధాన మంత్రి శంకుస్థాపన చేశారు. ఇందులో శివమొగ్గ- శికారిపుర- రాణిబెన్నూరు కొత్త రైలుమార్గం, కోటిగంగూరు రైల్ వే కోచింగ్ డిపో లు ఉన్నాయి. ఈ కొత్త రైలుమార్గాన్ని 990 కోట్ల రూపాయల తో నిర్మించనుండగా ఇది బెంగళూరు-ముంబయి ప్రధాన మార్గం లో మల్ నాడు ప్రాంతాని కి మెరుగైన సంధానాన్ని కల్పిస్తుంది. శివమొగ్గ నుండి కొత్త రైళ్ల ప్రారంభానికి, బెంగళూరు తో పాటు ప్రముఖ ల్ మరమ్మతు సదుపాయాల లో రద్దీ ని తగ్గించడానికి వీలుగా శివమొగ్గ నగరం లోని కోటెగంగూరు రైల్ వే కోచింగ్ డిపో ను 100 కోట్ల రూపాయల కు పైగా వ్యయం తో అభివృద్ధి పరచడం జరుగుతుంది.

వీటితో పాటు బహుళ రహదారి అభివృద్ధి ప్రాజెక్టులకూ ప్రధాన మంత్రి శంకుస్థాపన చేశారు. 215 కోట్ల రూపాయల కు పైగా వ్యయం తో నిర్మించే ప్రాజెక్టుల లో భైందూరు-రాణిబెన్నూరు ను కలుపుతూ ఎన్‌హెచ్-766ని పరిధి లో శికారిపుర పట్టణం కోసం కొత్త బైపాస్ రోడ్డు ఒకటి. మెగరవల్లి నుండి ఆగుంబె దాకా ఎన్‌హెచ్-169ఎ విస్తరణబీ ఎన్‌హెచ్-169 పరిధి లోని తీర్థహల్లి తాలూకాలో గల భరతీపుర వద్ద కొత్త వంతెన నిర్మాణం వంటివి ఉన్నాయి.

ఈ కార్యక్రమం లో భాగం గా జల్ జీవన్ మిశన్ కింద 950 కోట్ల రూపాయల తో చేపట్టిన పలు గ్రామీణ పథకాల కు ప్రధాన మంత్రి ప్రారంభోత్సవం చేయడంతో పాటు మరికొన్నిటికి శంకుస్థాపన కూడా చేశారు. వీటిలో గొతమపుర నహ 127 గ్రామాల కు సంబంధించిన బహుళ-గ్రామ పథకం ప్రారంభోత్సవం ఒకటి కాగా, 860 కోట్ల రూపాయల కు పైగా వ్యయం తో నిర్మించే మరో మూడు బహుళ-గ్రామ పథకాలు ఉన్నాయి. ఈ నాలుగు పథకాలు గృహాల కు నల్లా కనెక్ష న్ లను అందిస్తాయి. ఈ పథకాల వల్ల 4.4 లక్షల మందికి పైగా ప్రజలు లబ్ధి పొందుతారని ఒక అంచనా ఉంది.

శివమొగ్గ నగరం లో 895 కోట్ల రూపాయల కు పైగా విలువైన 44 స్మార్ట్ సిటీ ప్రాజెక్టుల ను కూడా ప్రధాన మంత్రి ప్రారంభించారు. వీటిలో 110 కి.మీ.ల పొడవైన 8 స్మార్ట్ రోడ్ ప్యాకేజీలు ఉన్నాయి& ఈ మేరకు ఇంటిగ్రేటెడ్ కమాండ్ ఎండ్ కంట్రోల్ సెంటర్, బహుళ-స్థాయి ల కార్ పార్కింగ్‌బీ స్మార్ట్ బస్ షెల్టర్ ప్రాజెక్టు లుబీ ఘన వ్యర్థ పదార్థాల ఆధునిక నిర్వహణ వ్యవస్థబీ శివప్ప నాయక్ పేలెస్ వంటి వారసత్వ ప్రాజెక్టుల ను ఇంటరాక్టివ్ మ్యూజియమ్ గా రూపొందించడం, 90 కస్టర్వేటి లేస్ స్, పార్కుల ఏర్పాటు, రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు లు వీటిలో భాగం గా ఉన్నాయి.

వైసిపి విజయానికి కార్యకర్తలు కంకణబద్ధులు కావాలి

మంజూరు చేసినందుకు మంత్రి అమర్నాథ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎంపీ బీసెట్టి వెంకట సత్యవతి మాట్లాడుతూ ప్రజల బాగోగులను తెలుసుకునే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు అనేక పరిశ్రమలను తీసుకువస్తున్నారని తెలియజేశారు.

ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ పార్టీలో జండా మోసే వారికి న్యాయం జరగాలని కోరారు.వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దాడి వీరభద్రరావు మాట్లాడుతూ మేధావులతో ఏర్పాటు అయినాకాననమండలి లో పని చేయడం అదృష్టమన్నారు. కాకనమండలి ఎన్నికల నియమావళిని తెలుపుతూ వైసిపి అభ్యర్థి సుధాకర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.పార్టీ సీనియర్ నాయకులు దాడి రత్నాకర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సుపరిపాలనను అందిస్తున్నారని అన్నారు. సంక్షేమ పథకాలన్ని లబ్ధిదారులకు నేరుగా అందజేస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. దీనివలన జగన్మోహన్ రెడ్డి 25 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా ఉంటారని ఆయన అన్నారు. సచివాలయం కన్వీనర్ల సలహాలను సచివాలయ సిబ్బంది పరిగణలోకి తీసుకోవాలని ఆయన కోరారు.

వైసీపీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకొని జగన్మోహన్ రెడ్డికి బహుమతిగా అందిస్తామని అన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ తమకు పదవులు రాలేదని పార్టీ శ్రేణులు నిరాశ చెందకూడదని విజ్ఞప్తి చేశారు. అందరికీ ఎవ్వుడో ఒకప్పుడు అవకాశాలు వస్తాయని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో జరిగే ఓటింగ్ విషయంలో ఓటర్లు జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ గెలిస్తే, పార్టీ 30 ఏళ్ల పాటు అధికారంలో ఉంటుందని ఆయన చెప్పారు. పార్టీ సీనియర్ నాయకుడు నాయకుడు జెపిఆర్ విద్యార్థుల సమస్యల గురించి ప్రస్తావించారు.

ఈ కార్యక్రమానికి అనకాపల్లి వైస్‌ఆర్‌సిపి పట్టణ అధ్యక్షులు జానకిరామరాజు అధ్యక్షత వహించారు. కార్పొరేటర్లు జాజుల ప్రసన్న లక్ష్మి, లక్ష్మి సౌజన్య, మందపాటి సునిత, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పలక యశోద రవి, కసింకోట ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు జడ్పీ వైస్ చైర్పర్సన్ భీశెట్టి సత్యవతమ్మ, డాక్టర్ విష్ణుమూర్తి, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, జడ్పీటీసీ కో ఆప్షన్ మెంబెర్ జోసెఫ్ , మళ్ల బుల్లిబాబు, కశింకోట మండల పార్టీ అధ్యక్షుడు గొల్లవిల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి నారాయణ కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశం

కూడా ఇస్తున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది. అప్పటివరకూ ప్రభుత్వం కూడా ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిలువరిస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చింది. దీంతో నారాయణ కేసులో విచారణను సుప్రీంకోర్టు ధర్మాసనం ముగించింది.

స్పందన అర్జీలను సత్వరంగా పరిష్కరించాలి

ఓపెన్ చేసి అర్జీని పరిష్కరించేందుకు తగు చర్యలు చేపట్టాలన్నారు.

పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలకు సంబంధించి ఈ నెల 28వ తేది మరియు మార్చి 7వ తేదిన ఏఎమ్‌ఆర్‌డీఏ చిల్లర ఎరీనాలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు పోలింగ్ వ్యక్తిగత శిక్షణ నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున సంబంధిత అధికారులు శిక్షణ కార్యక్రమానికి హాజరు కావాలని తెలిపారు.

అనంతరం ప్రజల దగ్గర నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. సోమవారం స్పందన కార్యక్రమంలో 191 విజ్ఞప్తులు అందాయి.

ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటి కలెక్టర్ జ్యోతి మాధవి, డీఎస్‌పీ సూర్య ప్రకాష్ రావు, పోలీస్ అధికారులు , మునిసిపల్ అధికారులు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

శ్రీ నూకాంబిక ఆలయ అభివృద్ధికి మూడు కోట్ల రూపాయలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్రప్రజల ఇలవేల్పు ప్రముఖ పుణ్యక్షేత్రం అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయ అభివృద్ధికి తిరుమల తిరుపతి దేవస్థానం నుండి మూడు కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు టీటీడీ చైర్మన్ ఎస్ వి సుబ్బారెడ్డి ప్రకటించారు. సోమవారం తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై వి సుబ్బారెడ్డిశ్రీ నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్నారు. ముందుగా ఆలయానికి చచ్చిన ఆయనకు పార్లమెంట్ పార్టీ పరిశీలకుడు దాడి రత్నాకర్ పూలమాలవేసి ఘనంగా స్వాగతం పలికారు, ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో సుబ్బారెడ్డికి స్వాగతం పలికారు. రాష్ట్ర పరిశ్రమ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వై వి సుబ్బారెడ్డిని శాలువతో సత్కరించారు . అమ్మవారి చిత్రపటాన్ని ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయ అభివృద్ధికి మూడు కోట్ల రూపాయలు అందజేస్తున్నట్లు ప్రకటించారు. ఆయన వెంట పార్లమెంట్ సభ్యురాలు బొత్తి వెంకట సత్యవతి విష్ణుమూర్తి దంపతులు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్, మాజీ శాసనసభ్యులు చింతలపూడి వెంకట రామయ్య, వైసీపీ యువ నాయకుడు దాడి వైవీర్, కార్పొరేటరు కొణతాల నీలిమ భాస్కర్, పీలా లక్ష్మి, సౌజన్య రాంబాబు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుటకు అహర్నిశలు కృషి చేస్తాం : బుడుమూరి

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యక్రమం లో క్లస్టర్ యూనిట్ ఇంచార్జ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పునియోజకవర్గం శాసనసభ్యుడు వెలగపూడి రామకృష్ణ బాబు, మాజీ హోమ్ శాఖ మంత్రి నిమ్మకాయల చిన్నరాజప్ప హాజరయ్యారు. రానున్న ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్. వేపాడ చిరంజీవి రావు ని గెలుపుకు అహర్నిశలు కృషిచేసి డాక్టర్ చిరంజీవి రావు ని గెలిపించి తీరుతామని, పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి ప్రతి ఒక్క ఓటర్ ని కలిసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ని గెలిపించాలని కోరుతున్నామని సమావేశం లో విశాఖ పార్లమెంట్ ఎస్సి సెల్ అధ్యక్షులు 9 వ వార్డు ఇంచార్జ్ బుద్ధుమూరి గోవింద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులైన వారందరికీ టీకాలు శతశాతం వేయాలి

రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలంలో అర్హులైన చిన్నారులందరికీ టీకాలు శతశాతం వేయాలని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ దొర సూచించారు కొత్తకోట పిహెచ్సి పరిధిలో టి అజ్జాపురం సచివాలయంలో జరుగుతున్న ప్రత్యేక టీకాల కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు ఈ సందర్భంగా టీకాలకు ఉపయోగించే పరికరాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు ఆశా కార్యకర్తలు ఆయా గ్రామాల్లో అర్హులైన చిన్నారులందరికీ టీకాలు గురించి తెలియజేయాలన్నారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి రజని ఎం పి హెచ్ ఎస్ మల్లిబాబు సిబ్బంది పాల్గొన్నారు.

విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులు పై త్వరితగతిన స్పందించి , పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ.జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు. ఐపియస్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందన కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు. ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ స్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ డా ఏ. దిలీప్ కిరణ్ గారు, ఎస్ బి, సి ఐ, యెస్ . శ్రీనివాస్ , డిసిఆర్ బి, సి ఐ. యెస్ . వి . ప్రభాకర్ మరియు డిసిఆర్ బి, ఎస్ ఐ. పి. దినకర్ గార్లు పాల్గొన్నారు.

దక్షిణ మధ్య రైల్వే

W దక్షిణ మధ్య రైల్వే పరిధిలో మంచిర్యాల - సిర్పూర్‌కాగజ్‌నగర్ మార్గంలో ఉన్న మందమర్రి రైల్వే స్టేషన్‌ను www.indianrailways.gov.in ద్వారా ఈ-వేలం ద్వారా లీజుకు ఇవ్వడం జరుగుతుంది.

ఇ-వేలం నం.: MDM/COML/e-Auction/2022/01

ఇ-వేలం నం: 15_ఎన్ ఎస్ ఎస్_23_ఓటీ

ఎస్ఎస్ఈ (కమర్షియల్) ఎస్ఎస్ఈ (కమర్షియల్) ఎస్ఎస్ఈ (కమర్షియల్)

ఒలింపిక్ అసోసియేషన్ ఎన్నిక ఏకగ్రీవం

శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా వరసగా ఎనిమిదో సారి కూడా ధర్మాన కృష్ణ దాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1994 నుంచి ఇప్పటివరకు ఆయన ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికవుతూ మూడు దశాబ్దాలుగా సుదీర్ఘకాలం ఆ పదవి చేపట్టిన వ్యక్తిగా రికార్డ్ సృష్టించారు. శ్రీకాకుళం నగరంలోని గురిటి పోలమ్మ ఆలయ కమ్యూనిటీ హాల్లో ఆదివారం ఒలింపిక్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. అసోసియేషన్ లో ఉన్న ఒక్కొక్క పదవికి ఒక్కొక్కరే నామినేషన్లు దాఖలు చేయడంతో ఎన్నికల అధికారులు బివి రమణ, కే. గోపి, ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ అసోసియేషన్ మెహాన్ వెంకటావులు ఈ ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ప్రకటించారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా వరుసగా 8వ సారి ధర్మాన కృష్ణ దాస్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శి గా మెంటాడ సాంబమూర్తి, కోశాధికారిగా యాళ్ల పోలినాయుడు, ఉపాధ్యక్షులుగా శిమ్మ రాజశేఖర్, మెంటాడ పద్మనాభం, చిట్టి నాగభూషణం, బివి లక్ష్మణ దేవ్, కే ఎన్ ఎస్ వి ప్రసాద్, కే మధుసూదన్ రావు, సంయుక్త కార్యదర్శులుగా పీ.తవిటియ్య, ఎంవి రమణ, కామర భాస్కరరావు, ఎస్ శ్రీనివాసరావు, ఎం ఎస్ ని శేఖర్, కార్యవర్గ సభ్యులుగా రెడ్డి శివకుమార్, కొండవల్లి రవికుమార్, సిగిరిపల్లి లక్ష్మీదేవి, బాడన నారాయణరావు, ఎన్వి జగన్నాధం, పైడి గోవిందరావులు ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో ఉన్నారు.

రాజకీయులకు, కుల, మత, వర్గ భేదాలకు అతీతంగా ఉన్నవి ఒక్క క్రీడలు మాత్రమేనని ఒలింపిక్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్ తెలిపారు. ఎన్నికల అనంతరం నూతన కార్యవర్గాన్ని ఉద్దేశిస్తూ కృష్ణదాస్ మాట్లాడుతూ తనను మరోసారి అధ్యక్షునిగా ఎన్నుకోవడం బాధ్యతను మరింత పెంచుతుందని చెప్పారు. జిల్లాలో ముసుపెన్నడూ లేని విధంగా ఎన్నో క్రీడలలో మంచి ప్రతిభను కనబరుస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడాకారులు రాణిస్తున్నారని కొనియాడారు. జిల్లాలో క్రీడాకారులకు కొదవలేదని విద్య నేర్పిన గురువులు, తల్లిదండ్రులు ప్రోత్సాహాన్ని అందిస్తే మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. జిల్లాలో క్రీడాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని గురించి ఈ సందర్భంగా కృష్ణ దాస్ వివరించారు.

విశాఖ నగరాన్ని కాలుష్యం నుండి కాపాడుకుందాం అని మేయర్ గారి పిలుపు మేరకు జీవీఎంసీ అధికారులు కార్పొరేటర్లు మరియు చాలా మంది ప్రజలు స్వచ్ఛందంగా సోమవారం పాల్గొన్నారు. ఇంకకీ ఆ మాజీ మంత్రి ఎవరు..? ఎక్కడుంచి పోటీ చేయాలని ఫ్లాన్ చేసుకుంటున్నారు..? అనే విషయాలు పరిశిలిస్తే..

ఆ మాజీ మంత్రి మరెవరో కాదంటోయ్.. సీనియర్ నేత ఆది నారాయణరెడ్డి. ఈ పేరు తెలుగు రాష్ట్రాల ప్రజలకు ప్రత్యేకించి పరిచయం చేయనక్కర్లేదు. కాంగ్రెస్, టీడీపీ హయాంలో ఈయన ఓ వెలుగు వెలిగారు. కాంగ్రెస్ పార్టీతో రాజకీయ అరంగేట్రం చేసిన ఆదినారాయణ రెడ్డి.. 2004, 2009 ఎమ్మెల్యేగా గెలిచారు. అప్పటి వరకూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి విధేయుడిగా ఉన్న ఆది.. వైసీపీ స్థాపన తర్వాత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నమక్కరంలో కండువా కప్పుకున్నారు. 2014లో వైసీపీ తరపున పోటీ చేసి గెలుపొందారు. ఈ మూడు సార్లు కూడా ఆదినారాయణరెడ్డి గెలిచింది రామసుబ్బారెడ్డిపైనే 2014లో గెలిచిన తర్వాత వైసీపీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. అప్పట్లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో టఫ్ ఉన్నప్పటికీ బీటెక్ రవిని గెలిపించుకుని జగన్ ఇలాళాలో ఆది తన సత్తా ఏంటో చూపించారు. దీంతో జిల్లాలో టీడీపీ ప్రాబల్యం పెంచుకోవాలని భావించి కడప జిల్లాగా నేతగా ఉన్న ఆదినారాయణ రెడ్డికి మంత్రి పదవి ఇచ్చారు. అప్పుడికి ఆయన మరింత జోష్‌తో పనిచేసి పార్టీని బలోపేతం చేయడానికి చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేశారు. అయితే.. 2019 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా కాకుండా కడప జిల్లా ఎంపీగా పోటీచేసి ఘోర పరాజయం పాలయ్యారు. సైగా టీడీపీ అధికారంలోకి రాకపోవడం, మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో ఆదినారాయణపై ఆరోపణలు రావడంతో సైకిల్ పార్టీకి గుడ్ బై చెప్పి బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. అయితే అప్పటి వరకూ ఒంటికాలిపై లేచిన ఆది.. వైసీపీ అధికారంలోకి రావడంతో ఇబ్బందులు తప్పవని భావించి జాతీయ పార్టీ అయిన బీజేపీ తీర్థం పుచ్చుకున్నారని అప్పట్లో అందరూ అనుకున్నారట. ఈయన ప్రత్యర్థి రామసుబ్బారెడ్డి కూడా టీడీపీకి టాటా చెప్పి వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు.

బీజేపీ నుంచి టీడీపీ వైపు..!

సీనియర్ నేతగా ఉన్న ఆది బీజేపీలో చేరినప్పటికీ ఆయన్ను పట్టించుకునే నాథుడు లేరని మొదట్నుంచీ వార్తలు వస్తున్నాయి. సైగా రాయలసీమలో బీజేపీ ఏ మాత్రం బలోపేతం కాకపోవడంతో ఇక రానున్న ఎన్నికల్లో కమలం పార్టీ తరపున పోటీ చేయడమే కష్టమని భావించిన ఆయన.. సొంత గూటికి చేరాలని భావిస్తున్నారట. మార్చి నెల చివరికల్లా టీడీపీ అధినేత చంద్రబాబు సమక్షంలో పసుపు కండువా కప్పుకోవాలని అనుచరులతో మాట్లాడుకుంటున్నారట. పార్టీలో చేరడం వరకూ ఓకే.. టికెట్ దక్కుతుందా లేదా అనేది సందేహమేనట. ఎందుకంటే.. ఆదినారాయణరెడ్డి అప్పట్లో టీడీపీకి గుడ్ బై చెప్పినా ఆయన సోదరుడు మాత్రం సైకిల్ పార్టీనే నమ్ముకుని ఉన్నారు. సైగా.. ఆన్న కుమారుడు భూపేష్ జమ్మలమడుగు టీడీపీ ఇన్‌చార్జ్‌గా ఉన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ తరపున పోటీచేయాలని విస్తృతంగా జనాల్లో తిరుగుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో జమ్మలమడుగు ఎమ్మెల్యే టికెట్ వచ్చే ఆశల్లేనట్లే. అందుకే అయితే జమ్మలమడుగు లేకుండే మరొకటి అని ముందుగానే పద్దుటూరు టికెటైనా అడగాలని భావిస్తున్నారు. ఈ విషయం టీడీపీ అధిష్టానం దృష్టికి కూడా చేరవేశారని తెలియవచ్చింది. అయితే.. కడప జిల్లా టీడీపీ అధ్యక్ష పదవి, పొలిట్ బ్యూరో స్థానం కూడా ఇవ్వాలని ఆదినారాయణ అడుగుతున్నట్లు తెలుస్తోంది. పద్దుటూరులో టీడీపీ టికెట్ కోసం చాలా రోజులుగానే సీనియర్ల మధ్య పెద్ద గొడవే జరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఈయన అక్కడికెళ్తే ఎలా ఉంటుందో ఏంటో మరి.

త్రాగునీరు సరఫరాలో దుర్వినియోగంతో కూడిన బురదనీరు సమస్య పరిష్కరించాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శి రెడ్డి శ్రీదేవి ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం పట్టణ మహిళలతో కలిసి మున్సిపల్ త్రాగునీరు సరఫరా లో వస్తున్న బురద నీరు దుర్వాసనతో కూడుకున్న నీటివలన ప్రజలకు రోగాలు వస్తాయని భయాందోళనలు చెందుతున్నారని,సమస్య పరిష్కరించాలని నిరశన తెలిపి అనంతరం ఆర్ ఓ రూపెన్ కు వినతిపత్రం ఇచ్చారు.లిసమస్య పరిష్కారం కాకపోతే పట్టణ మహిళలతో పెద్దఎత్తున నిరశన ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ నాయకులు గెద్ద తులసి, మన్యం గౌరమ్మ,బంకురు జయలక్ష్మి, సిజటియు జిల్లా నాయకులు వి.ఇందిరా,గొర్లి వెంకటరమణ,పట్టణ సిజటియు నాయకులు బంకురు సూరిబాబు,పట్టణ పౌర సంక్షేమ సంఘం కార్యదర్శి పాకల సన్యాసిరావు,మహిళలు పాల్గొన్నారు.

ప్రతీ వెనుకబడిన వర్గానికి అపన్న హస్తం అందించే ప్రయత్నం మనది

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం పురపాలక సంఘం పెలగాం ప్రాంతానికి చెందిన కళింగ వైశ్య సేవాసంగం అధ్వర్యంలో శ్రీవారి సన్నిధి కళ్యాణ మండపం పద్ద జామి క్రిను పర్యవేక్షణలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు పాల్గొనడం జరిగినది. కార్యక్రమంలో సంఘం నూతన అధ్యక్షులు గుడ్ల ప్రసాద్ మాట్లాడుతూ పెలగాం ప్రాంతంలో ఇటీవల కాలంలో 250 కుటుంబాలతో కలిసి పేలగామ్ కళింగ వైశ్య సేవాసంగం ఏర్పాటు కావడం మా అహ్వానాన్ని మన్నించి మా మొదటి సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా రావడం మా అందరికీ చాలా సంతోషదాయకంగా ఉంది అని తెలుపుతూ తమ కులంలో గల సమస్యలను, ఇబ్బందులను, పేద కుటుంబాల ఆర్థిక స్థితి గతులపై ఎమ్మెల్యేకి ఏకరువు పెట్టుకుని వాటి పరిష్కారానికి అభ్యర్థన చేయడంతో పాటు సభ్యులలో కొందరు వారి సమస్యలను సభద్వారా నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరికీ అభినందనలు తెలియజేస్తూ ఈ సమావేశానికి తాను విచ్చేయడానికి గల ప్రధాన కారణం మీ అందరి సమస్యలను తెలుసుకోవడం తో పాటు ప్రభుత్వం తరుపున మీకు ఏ విధమైన సహాయ సహకారాలు ఆశిస్తున్నారు మీ అందరి సమస్యల పరిష్కారానికి ఉద్దేశించి ముఖ్యంగా ఈ కార్యక్రమానికి విచ్చేయడం జరిగింది అని ఎమ్మెల్యే తెలిపారు. సభలో సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే ఆయా సమస్యల పరిష్కారానికి తప్పక కృషి చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. అలాగే సభ్యుల కోరిక మేరకు ఆర్థికంగా వెనుకబడి ఉండి రాష్ట్రంలో గల పుణ్య తీర్థాలు ఎవరైనా సందర్శించాలని కోరిక ఉన్న వారందరికీ తన సొంత ఖర్చులతో తీసుకు వెళ్లి తీసుకు రావడం జరుగుతుంది అని ఈ విశయం గతంలో చెప్పడం జరిగింది అని ఇప్పుడు కూడా అదే విశయం మళ్లి చెప్పడం జరుగుతుంది అని తెలిపారు. అలానే వైస్యులలో ఆర్థికంగా వెనుకబడి, అర్హత ఉన్న వారు అందరికీ తప్పక ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించేలా చూడటం జరుగుతుంది అని వారికి హామీ ఇచ్చారు. మీ అందరికీ తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను అని ఎవరు వచ్చి ఏ సమస్య చెప్పుకున్న తప్పక పరిష్కరించడం జరుగుతుందని వారికి పూర్తి హామీ ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ని సంఘం సభ్యులు అందరూ ఘనంగా సన్మానించి తమకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే గారికి అందరూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇటీవలనే జిల్లా నూతన వర్తక వాణిజ్య విభాగ అధ్యక్షులుగా ప్రభుత్వంచే నియామకం కాబడిన అందవరపు కోటేశ్వరరావు ముఖ్య అతిథులుగా విచ్చేసి తనకు గొప్ప అవకాశం ఇచ్చిన సీఎం వైఎస్ జగన్‌కి ఎమ్మెల్యేద్వారా కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బెళగం కళింగవైశ్య నూతన అధ్యక్షుడు కొత్తకోట ప్రసాద్, కార్యదర్శి కోశాధికారి గుడ్ల నాగరాజు, సమావేశంనకు అధ్యక్షతను కళింగవైశ్య ప్రతినిధి గెంబలి శ్రీరాముచంద్రమూర్తి (చెన్ను), కార్యదర్శి సంకా గౌరి సంకరరావు, సంఘం పెద్దలు, సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బీజేపీకి కీలక నేతలు గుడ్ బై.. టీడీపీ తీర్థం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో మరో ఏడాది మాత్రమే ఎన్నికలకు సమయం ఉంది. దీంతో అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలు తమకు ఎక్కడైతే గెలుపు అవకాశాలున్నాయో..? ఏ పార్టీ అయితే తమకు టికెట్ ఇస్తుందో..? అని అనుకూల పరిస్థితులను వెతుక్కుంటున్నారు. ఈ క్రమంలో కొందరు నేతలు ఇప్పటికే ప్రతిపక్ష పార్టీల నుంచి అధికార పార్టీలోకి జంపింగ్‌లు చేస్తున్నారు. మరికొందరు ఏపీ బీజేపీకి కీలక నేతలు గుడ్ బై చెప్పి టీడీపీ తీర్థం పుచ్చుకుంటున్నారు. ఇటీవలే మాజీ మంత్రి, సీనియర్ నేత కన్నా లక్ష్మీ నారాయణ.. టీడీపీ అధినేత నారా చంద్రబాబు సమక్షంలో పసుపు కండువా కప్పుకున్నారు. ఇదే బాటలో మరికొందరు నేతలు టీడీపీ కండువా కప్పుకోబోతున్నారని వార్తలు వినిపిస్తుండగా.. తాజాగా ఓ మాజీ మంత్రి కూడా టీడీపీ వైపు చూస్తున్నారట. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలవాలని ప్లాన్ చేసుకుంటున్నారట. అంతేకాదు ఇప్పటికే సొంత నియోజకవర్గంతో పాటు మరో కీలక నియోజకవర్గాన్ని ఆయన ఎంపిక చేసుకున్నారట. ఇంతకీ ఆ మాజీ మంత్రి ఎవరు..? ఎక్కడినుంచి పోటీ చేయాలని ప్లాన్ చేసుకుంటున్నారు..? అనే విషయాలు పరిశిలిస్తే..

ఆ మాజీ మంత్రి మరెవరో కాదంటోయ్.. సీనియర్ నేత ఆది నారాయణరెడ్డి. ఈ పేరు తెలుగు రాష్ట్రాల ప్రజలకు ప్రత్యేకించి పరిచయం చేయనక్కర్లేదు. కాంగ్రెస్, టీడీపీ హయాంలో ఈయన ఓ వెలుగు వెలిగారు. కాంగ్రెస్ పార్టీతో రాజకీయ అరంగేట్రం చేసిన ఆదినారాయణ రెడ్డి.. 2004, 2009 ఎమ్మెల్యేగా గెలిచారు. అప్పటి వరకూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి విధేయుడిగా ఉన్న ఆది.. వైసీపీ స్థాపన తర్వాత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నమక్కరంలో కండువా కప్పుకున్నారు. 2014లో వైసీపీ తరపున పోటీ చేసి గెలుపొందారు. ఈ మూడు సార్లు కూడా ఆదినారాయణరెడ్డి గెలిచింది రామసుబ్బారెడ్డిపైనే 2014లో గెలిచిన తర్వాత వైసీపీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. అప్పట్లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో టఫ్ ఉన్నప్పటికీ బీటెక్ రవిని గెలిపించుకుని జగన్ ఇలాళాలో ఆది తన సత్తా ఏంటో చూపించారు. దీంతో జిల్లాలో టీడీపీ ప్రాబల్యం పెంచుకోవాలని భావించి కడప జిల్లాగా నేతగా ఉన్న ఆదినారాయణ రెడ్డికి మంత్రి పదవి ఇచ్చారు. అప్పుడికి ఆయన మరింత జోష్‌తో పనిచేసి పార్టీని బలోపేతం చేయడానికి చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేశారు. అయితే.. 2019 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా కాకుండా కడప జిల్లా ఎంపీగా పోటీచేసి ఘోర పరాజయం పాలయ్యారు. సైగా టీడీపీ అధికారంలోకి రాకపోవడం, మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో ఆదినారాయణపై ఆరోపణలు రావడంతో సైకిల్ పార్టీకి గుడ్ బై చెప్పి బీజేపీ తీర్థం పుచ్చుకున్నారని అప్పట్లో అందరూ అనుకున్నారట. ఈయన ప్రత్యర్థి రామసుబ్బారెడ్డి కూడా టీడీపీకి టాటా చెప్పి వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు.

బీజేపీ నుంచి టీడీపీ వైపు..!

సీనియర్ నేతగా ఉన్న ఆది బీజేపీలో చేరినప్పటికీ ఆయన్ను పట్టించుకునే నాథుడు లేరని మొదట్నుంచీ వార్తలు వస్తున్నాయి. సైగా రాయలసీమలో బీజేపీ ఏ మాత్రం బలోపేతం కాకపోవడంతో ఇక రానున్న ఎన్నికల్లో కమలం పార్టీ తరపున పోటీ చేయడమే కష్టమని భావించిన ఆయన.. సొంత గూటికి చేరాలని భావిస్తున్నారట. మార్చి నెల చివరికల్లా టీడీపీ అధినేత చంద్రబాబు సమక్షంలో పసుపు కండువా కప్పుకోవాలని అనుచరులతో మాట్లాడుకుంటున్నారట. పార్టీలో చేరడం వరకూ ఓకే.. టికెట్ దక్కుతుందా లేదా అనేది సందేహమేనట. ఎందుకంటే.. ఆదినారాయణరెడ్డి అప్పట్లో టీడీపీకి గుడ్ బై చెప్పినా ఆయన సోదరుడు మాత్రం సైకిల్ పార్టీనే నమ్ముకుని ఉన్నారు. సైగా.. ఆన్న కుమారుడు భూపేష్ జమ్మలమడుగు టీడీపీ ఇన్‌చార్జ్‌గా ఉన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ తరపున పోటీచేయాలని విస్తృతంగా జనాల్లో తిరుగుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో జమ్మలమడుగు ఎమ్మెల్యే టికెట్ వచ్చే ఆశల్లేనట్లే. అందుకే అయితే జమ్మలమడుగు లేకుండే మరొకటి అని ముందుగానే పద్దుటూరు టికెటైనా అడగాలని భావిస్తున్నారు. ఈ విషయం టీడీపీ అధిష్టానం దృష్టికి కూడా చేరవేశారని తెలియవచ్చింది. అయితే.. కడప జిల్లా టీడీపీ అధ్యక్ష పదవి, పొలిట్ బ్యూరో స్థానం కూడా ఇవ్వాలని ఆదినారాయణ అడుగుతున్నట్లు తెలుస్తోంది. పద్దుటూరులో టీడీపీ టికెట్ కోసం చాలా రోజులుగానే సీనియర్ల మధ్య పెద్ద గొడవే జరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఈయన అక్కడికెళ్తే ఎలా ఉంటుందో ఏంటో మరి.

ఎం.ఎల్.సి ఎన్నికలకు అంకెలతోనే ఓటు

విజయనగరం: ఉత్తరాంధ్రా పట్టభద్రుల ఎన్నికకు సంబంధించి ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బాలట్ పేపర్ విధానం లో ఎన్నిక జరగనున్నది. ఎం.ఎల్.సి ఎన్నికల్లో ఓటింగ్ విధానం సాధ్యతిక ఎన్నికలకు భిన్నంగా ఉంటుంది. ఈ ఎన్నికలకు అభ్యర్థులకు ఎదురుగా బాలట్ పేపర్ పై గుర్తులు ఉండవు. అభ్యర్థుల పేర్లు మాత్రమే ఉంటాయి. ఓటరు పేరుకు ఎదురుగా అంకె తోనే ఓటు వేయాలి. ఓటరు ప్రాధాన్యత క్రమం లో అభ్యర్థులందరికీ ఓటు వేయవచ్చు. ఓటు ఎలా వేయాలి, ఎలా వేయకూడదు అనే అంశాలను పొందుపరస్తూ అవగాహన కల్గించడానికి ఎన్నికల కమిషన్ పోస్టర్ ను రూపొందించింది.

ఓటు ఎలా వేయాలి :

1. మీకు ఇచ్చిన బ్యాలెట్ పేపర్ మీద అభ్యర్థుల పేర్లు మరియు ఫొటోలు ఉంటాయి.
2. మీరు మొదట ప్రాధాన్యం ఇచ్చే వారికి అభ్యర్థుల ఎదురుగా 1, 2, 3 నెంబర్లు లేదా రోమన్ అంకెలు వేయాలి.
3. పోలింగ్ కేంద్రాల్లో ఇచ్చే పెన్ మాత్రమే వాడాలి.
4. వెళ్ళేటపుడు మీ ఐడీ ప్రూఫ్ లు తీసుకొని వెళ్ళాలి.... ఎలక్షన్ కమిషన్ నిర్ణయించే ప్రూఫ్లు.
5. బూత్ లోపలకు వెళ్ళే ముందు మీ పేరు చూసుకుని సంతకం పెట్టాలి.
6. బూత్ బయట ఓటర్ లిస్టు లో మీ పేరు మరియు క్రమ సంఖ్య చూసుకోండి.

ఎలా వేయకూడదు :

1. మీ సొంత పెన్ వాడకూడదు.
2. ఒకే నెంబర్ ఇద్దరు అభ్యర్థులకు ఇవ్వకూడదు.
3. ఒకటి అని రాయకూడదు. ఇంగ్లీష్ లో కూడా వన్ అని రాయకూడదు
4. బ్యాలెట్ పేపర్ లో ఎక్కువ పేర్లు ఉంటాయి, ఆ పేర్ల లో మీకు నచ్చిన వారికి 1 వ నంబర్ వెయ్యాలి.
5. బ్యాలెట్ పేపర్ వారు చెప్పే పద్ధతులలో ఫోల్డ్ చేసి వేయక పోతే ఇన్వాలిడ్ గా తీసుకుంటారు.
6. మీరు ఇచ్చే నంబర్స్ గట్టిగా పెన్ తో రుద్దరాదు.
7. అభ్యర్థి పేరు మరియు బాక్స్ ప్రక్కన కాకుండా మరే ఇతర ప్రదేశాలలో వేసినా ఓటు చెల్లదు.
8 . 1 వేయకుండా మిగతా నంబర్స్ వేస్తే ఓట్ చెల్లదు
11. అభ్యర్థులు ఎక్కువ ఉండే అందరికి వేయవలసిన అవసరం లేదు. ఉదా: 70 మంది ఉంటే అందరికీ అవసరం లేదు...ప్రాధాన్యత లో కొందరికి వేస్తే సరిపోతుంది.

ఘనంగా కల్పనా కల్చరల్ సొసైటీ 30వ వార్షికోత్సవ మహోత్సవ వేడుకలు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): కల్పనా కల్చరల్ సొసైటీ వర్షకోత్సవ వేడుకలు లో ఏ.పి.టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.వారి పర్యటనలో భాగముగా పార్వతీపురంలో కల్పనా కల్చరల్ సొసైటీ తరుపున డాక్టర్ హేమంత్ కుమార్ ఆహ్వానం మేరకు 30వ వార్షికోత్సవ సందర్భముగా నిర్వహించే సాంస్కృతిక వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. చైర్మన్ ని సంస్థ నిర్వాహకులు హేమంత్ కుమార్ చైర్మన్ ని ఘనముగా సత్కరించడం జరిగింది.తదుపరి చైర్మన్ సంస్థ నిర్వహించే పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశిష్ట సేవలను కొనియాడుతూ నూతనంగా ఏర్పడిన పార్వతీపురం మన్యం జిల్లా లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వించే క్రమంలో తనవంతు సహాయ సహకారాలు ఎప్పుడు వుంటాయని గత కొన్ని సంవత్సరాలుగా ఈ కార్యక్రం ల్లో పాల్గొనుట అదృష్టంగ్ భావిస్తున్నాని తెలుపుతూ ముఖ్య నిర్వాహకులు జన శ్రీ హేమంత్ కుమార్ ని ప్రత్యేక మెమెంటో తో పటు దుసలువా తో అభినందించడం జరిగింది.సాంస్కృతిక కార్యక్రమాలో పాల్గొనడం వలన ప్రజలలో నూతన ఉత్సాహము పెరిగి తద్వారా ఆనందముగా జీవించడానికి ఒక మంచి ఔషదంలా పనిచేస్తుందని కనుక సాంస్కృతిక కార్యక్రమాలు తప్పకుండా నిర్వహించాలని తెలియజేయడం జరిగింది.పై ఈ కార్యక్రమంలో కాగన ప్రకాష్ , మాజీ సర్పంచులు గంట రామకృష్ణ ఆరాసాడా మాజీ సర్పంచులు కల్లూరు గౌరీ అరసాద రాజు బడే సింహాచలం నాయుడు తదితరులు సంస్థ తరుపున ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలని గ్రంథాలయం సంస్థ జిల్లా అద్యక్షులు శివ శేషవరపు రావు అన్నారు.ఈమేరకు పార్వతీపురం మండలం నర్సిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. జన విజ్ఞాన వేదిక అధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో అధ్యక్షులు ఆర్. రత్న కుమార్, కార్యదర్శి డి.చంద్ర మౌళి, ఏపీటీఎఫ్ నాయకులు బాలకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వెంకట నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఈసందర్భంగా పలుపురు శాస్త్రవేత్తల చిత్ర పటాలను ప్రదర్శించారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ ను గెలిపించాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ ను గెలిపించాలని ఏ.పి.టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ పిలుపునిచ్చారు.వర్యటనలో భాగముగా వై .ఎస్.ఆర్.సి.పి.పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతం రాజు సుధాకర్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ పాల్గొనడం జరిగింది .పార్వతీపురంలో విద్యారంగంలో విశిష్ట సేవలను అందిస్తున్న ఉపాధ్యాయులను కలిసి కార్యక్రమంలో భాగముగా పార్వతీపురం మన్యం జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు ప్రముఖ హిందీ కాలేజ్ కరెస్పాండంట్ మంచుపల్లి శ్రీరాములు ,శ్రీ.వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చలపతి రావు, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆకుల రాజు, కేతిరెడ్డి రామన కుమార్ విజయ్ కుమార్ ధనుంజయ నాయుడు గార్లను కలిసి వారి కాలేజ్ ల్లో పనిచేస్తున్న సుమారుగా రెండు వందలకు పైగా గ్రాడ్యుయేట్ ఓటర్ల వారి సంస్థల లో పనిచేస్తున్న అందున వారి కి మరియు స్నేహితులు బంధువులు అందరు సహకరించి విద్యావంతులు మరియు ఉత్తరాంధ్ర జిల్లాల ఎమ్మెల్సీగా నామినేషన్ సమర్పించిన సీతం రాజు సుధాకర్ ని రాబోయే ఎన్నికలలో అత్యధిక మెజారిటీ తో గెలిపించే విధముగా కృషి చేయాలని కోరడం జరిగింది, మరియు మొదటి ప్రాధాన్యత క్రింద క్రమం వొట్ 1 గా సీతంరాజు సుధాకర్ గారి పేరు ఎదురుగా వేసి అదేవిధముగా గ్రాడ్యుయేట్ ఓటర్లు అందరికి కూడా ఒక అవగాహన రూపములో తెలుపవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల ముఖ్య ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, గ్రాడ్యుయేట్ ఓటర్లు పాల్గొనడం జరిగింది.

స్పందన అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలపై తక్షణమే స్పందించి గడువులోపల పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. స్పందన కార్యక్రమాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, సంయుక్త కలెక్టర్ ఓ.ఆనంద్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సి.విష్ణు చరణ్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. స్పందన కార్యక్రమంలో సామాజిక, వ్యక్తిగత సమస్యలపై ప్రజలు అందజేసిన అర్జీలపై చర్యలు గూర్చి సంబంధిత అధికారులతో నేరుగా మరియు ఫోనుద్వారా మాట్లాడి తగిన విచారణ జరిపి వెంటనే పరిష్కారం చూపవలసినదిగా ఆదేశించారు. 86 దరఖాస్తులు స్పందన కార్యక్రమంలో అందాయి.

అర్జీలు వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

పాలకొండ మండలం, పాలకొండ పట్టణం మొగలివీధి కి చెందిన రెడ్డి గంగారావు తనకు, తన భార్యకు 70 సంవత్సరములు పైబడినవని తన కుమారులు తమను పోషించుటలేదని, తనకు మునిసిపాలిటీ కూరగాయల మార్కెట్ లో కేటాయించిన షాపు నెంబరు %--% 17 ను పెద్ద కుమారుడు రెడ్డి రఘునాధరావు, రెండవ కుమారుడు రెడ్డి మాధవరావులు ఆక్రమించి తమకు జీవనోపాధిలేకుండా చేసినారని, వయోవృద్ధుల పరిరక్షణ చట్టం ప్రకారం వారిపై చర్యలు తీసుకొని, తన పేరున గల షాపు తనకు యిప్పించి ఆదుకోవాలని అర్జీ అందజేసారు.

సాలూరుకు చెందిన రొంగలి ప్రేమ్ పట్టణంలోని బంగారమ్మకాలనీలో ఇళ్ళ కొనుక్కొని గొడకట్టుకొనుండగా ప్రక్క ఇంటిలోగల ఎస్.కె. కృష్ణ వారి కుమారులు క్రీను, రోషన్ తనపై దౌర్జన్యానికి పాల్పుడి, అసభ్యకరమైన పదజాలంతో దూషిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

పార్వతీపురం మండలం, దోకిశిల పంచాయితీ, తేలునాయుడువలస గ్రామ కాపురస్తుడు దండారి నాగన్న దొర అర్జీ అందజేస్తూ సీతానగరం మండలం చల్లంనాయుడువలస గ్రామానికి చెందిన కోట్టూన ఉమమహేశ్వరరావు తన మనవడు నీలకంఠకు ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని రూ.1,50,000/- తీసుకొని మోసం చేసారని, వారిపై చర్యలు తీసుకొని తన డబ్బులు తిరిగి ఇప్పించాలని కోరారు.

గుమ్మలక్ష్మిపురం మండలం డమ్మంగి పంచాయితీ పరిధిలోగల గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ హైస్కూల్, కోసంగిభద్రలో విద్యార్థులు నీరు సదుపాయం లేక ఇబ్బందులు పడుతున్నారని మరియు జోగిపురం, డోంగరకొక్కువ గ్రామాలకు రోడ్డు సదుపాయం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎం.పి.టి.సి. ఇరిడి కే.మల్లేశ్వరరావు వినపత్రం అందజేశారు.

గుమ్మలక్ష్మి పురం మండలం మంత్రతోల గ్రామానికి రోడ్డు సదుపాయంలేక వంద కుటుంబాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గ్రామానికి రోడ్ మంజూరు చేయాలని పి.కామేశ్వరరావు మరియు గ్రామస్తులు దరఖాస్తు అందజేశారు.

భామిని మండలం మనుకొండ గ్రామంలో గిరిజనులు సర్వేనెంబర్ 57-1 లోగల 14.96 ఎకరాల భూమిని 42 కుటుంబాలు సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నామని, పట్టాదారు పాస్ పుస్తకాలు ఇప్పించవలసిందిగా నిమ్మల సాంబయ్య మరియు గ్రామస్తులు కోరారు.

సీతంపేట మండలం ఇప్పగూడ గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 230,248,250,251 సుమారుగా 3.00 ఎకరములు పొరంబోకు భూమి కలదని, ఆ భూమిని స్థానిక గిరిజనులు సాగుచేస్తూ జీవనం సాగిస్తున్నారని, ఆ భూములను వేరే వాళు ఆక్రమణ చేసి ఉన్నారని, మరల రీ సర్వే చేసి వారి భూమిని వారికి అందజేయాలని టి.కుమార్ అర్జీ అందజేశారు.

గరుగుబిల్లి మండలం కొండదేవరం,సీతారాంపురం గ్రామాలకు సమీపంలో 200 మీటరుల దూరంలో పార్వతీపురం మున్సిపాలిటీ వారు డంపింగ్ యార్డ్ నిర్మాణం పలన గ్రామ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆ డంపింగ్ యార్డ్ ను నిలుపుదల చేయాలని గ్రామ సర్పంచ్ ఏ.అప్పలనాయుడు మరియు గ్రామస్తులు దరఖాస్తు అందజేశారు.

తోటపల్లి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో కొమరాడ మండలం దుగ్గి గ్రామానికి చెందిన 14 మందికి ఇంటి స్థలం పట్టా ఇచ్చి ఉన్నారని కాని ఇంతవరకు ఇంటి స్థలం ఇవ్వలేదని వెంటనే ఇంటి స్థలం ఇప్పించవలసిందిగా కొమరాడ మండలం దుగ్గి గ్రామానికి చెందిన జ.తేజేశ్వరరావు మరియు ఇతర

నిర్వాశితులు దరఖాస్తు అందజేశారు.

గుమ్మలక్ష్మిపురం మండలం గుమ్మలక్ష్మిపురం గ్రామానికి చెందిన బి.లక్ష్మి కొత్త రేషన్ కార్డు మంజూరు చేయాలని కోరారు.

పార్వతీపురం మండలం కొత్తవలస గ్రామానికి చెందిన ఎల్.రమేష్ బీకాం మరియు పాలిటెక్నికల్ పూర్తిచేసి ఉన్నానని ఏదైనా ఉపాధి హామీ కల్పించమని వినతి పత్రం సమర్పించారు.

పార్వతీపురం మండలం చినమరికి గ్రామానికి చెందిన కల్లూరి.సత్యనారాయణ తనకి పెన్షన్ రావడం లేదని పెన్షన్ మంజూరు చేయమని కోరారు.

పార్వతీపురం మండలం పెద్ద బొండపల్లి గ్రామానికి చెందిన పి.నరేష్ తనకు ఇద్దరు ఆడపిల్లలని, వారికి బాలికా సంరక్షణ పథకం స్కీం బాండు మంజూరు చేయవలసిందిగా దరఖాస్తు అందజేశారు.

సాలూరు మండలం మావుడి గ్రామానికి చెందిన సిహెచ్ పార్వతి తనకి ఆరోగ్యశ్రీ కార్డు మంజూరు చేయవలసిందిగా కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి బి.జగన్నాథ రావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.జి.కృష్ణాజి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయ అధికారి వి.చిట్టి బాబు, ఫైర సరఫరా సంస్థ జిల్లా మేనేజర్ ఎం.డి.నాయక్, జిల్లా సరఫరా అధికారి కె.వి.ఎల్.ఎన్ మూర్తి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా పశు సంవర్ధక అధికారి ఏ. ఈశ్వర రావు, జిల్లా విద్యా శాఖ అధికారి డా.ఎస్.డి.వి రమణ, జిల్లా సైనిక్ వెల్ఫేర్ అధికారి ఉరిటి సాయి కుమార్, జిల్లా ప్రణాళిక అధికారి పి. వీర రాజు తదితరులు పాల్గొన్నారు.

యువతా గుండె పోటుకు గురి కావద్దు !

వయసుతో సంబంధం లేకుండా గుండెలు ఆగిపోతున్నాయి! గుండెలు భద్రం ఇప్పుడు వాడుతున్న నూనెలు , ఉప్పులు , కూల్ డ్రింక్స్ , ప్యాకెట్ ఫుడ్స్ , బేకరీ ఫుడ్స్ , ఫారం గుడ్లు , ఫారం చికెన్ . రాత్రులంతా ఫోన్లతో గడపడం . లేట్ నైట్ పడుకోవడం , లేటుగా నిద్ర లేవడం . పగలంతా ఎక్కువగా పడుకోవడం . శరీరానికి శ్రమ చెప్పకపోవడం . వాకింగ్ చేయకపోవడం .

పై వాటిని మానేసి ...

బదులుగా ...

గానుగ నూనెలను వాడండి . రాక్ సాల్ట్ వాడండి . ఆకుకూరలు , కూరగాయలు , పండ్లు ఎక్కువగా తినండి . కొబ్బరినీళ్లు , నాచురల్ జ్యూసులు తాగండి . ఆర్సానిక్ ఆహారం తీసుకోండి . ఆహారంలో మొక్కజొన్న , జొన్న రొట్టెలు , గోధుమ రొట్టెలు , పిల్లల వాళ్ళు . చిరుధాన్యాలు తీసుకోండి . రాత్రులు పోన్లతో ఎక్కువ గడపకుండా త్వరగా నిద్రపోండి . త్వరగా లేవండి . ఒంటికి సూర్యకిరణాలను తాకనివ్వండి . పగటి పూట నిద్రపోకండి . శరీరక శ్రమ చేయండి !

మీ

డా. రవికుమార్

కిమ్స్ హాస్పిటల్.

"విశాఖ ట్రావెల్ గైడ్ - బుక్ లో ఫ్రీ యాడ్స్ లిస్ట్ " సేవ ప్రారంభం

ప్రపంచ స్వచ్ఛంద సేవా సంస్థ ల దినోత్సవం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరానికి చెందిన ప్రముఖ పర్యాటక స్వచ్ఛంద సంస్థ విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ మరియు టీవీ టూరిజం , డిజిటల్ వీడియోస్ సంస్థల ఆధ్వర్యం లో స్థానిక ఆడ్మిన్ ఆఫీస్ లో ఈరోజు ఫిబ్రవరి 27 న ప్రపంచ స్వచ్ఛంద సేవా సంస్థ ల దినోత్సవం సందర్భంగా ఫౌండర్ ప్రెసిడెంట్ మరియు ప్రముఖ దర్శకుడు జాతియ అవార్డు గ్రహీత డాక్టర్ మణి భూషణ్ గారి చేతుల మీదుగా సంస్థ ట్రెజరర్ శ్రీమతి నీరజ సమక్షంలో ఈరోజు ఎంతో ప్రపంచ పర్యాటకుల ద్వారా విశేష ఆదరణ పొందిన " విశాఖ ట్రావెల్ గైడ్ - బుక్ లో ఫ్రీ యాడ్స్ లిస్ట్ " సేవ ప్రారంభం చేసారు .

ఈ సందర్భంగా ఫౌండర్ మణి భూషణ్ మాట్లాడుతూ నా స్వీయచరనలో విడుదలై సుమారు 50 వేల కాపీ లు ప్రపంచ వ్యాప్తంగా పర్యాటకులకు విశాఖ అందాలు పరిచయం చేసిన గైడ్ బుక్ ను తిరిగి సరికొత్త సమాచారంతో రంగురంగుల ఆకర్షణతో ఈ ఉగాదికి విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని. ఇందులో పర్యాటకుల సౌకర్యం కోసం విశాఖ లో ఉన్న వ్యక్తిగత , వాణిజ్య , పర్యాటక , వ్యాపార , రాష్ట్ర ప్రభుత్వ సమాచారం పొందుపరుస్తున్నామని పీటికోసం ఉచిత ప్రకటనలు ఆహ్వానిస్తున్నామని ఈ సేవ ద్వారా ప్రతిఒక్కరి సమాచారం పుస్తకం లో మరియు వెబ్ సైట్ లో పొందుపరుస్తామని ఎవరైనా వారి సమాచారం లేదా వ్యాపార ప్రకటన ఇవ్వాలి అనుకుంటే 9848418582 నెంబర్ ద్వారా వివరాలు తెలుసుకోవచ్చని, ఈ అవకాశం కేవలం పరిమితకాలం ఉంటుందని విశాఖ వాసులు వినియోగించుకోవాలని ఈ సేవ ప్రారంభించామని , ఇది ప్రపంచ స్వచ్ఛంద సేవా సంస్థ ల దినోత్సవం కానుక అని పిలుపునిచ్చారు .

ఈ కార్యక్రమం లో వైస్ ప్రెసిడెంట్ గుణాదిత్య , సెక్రెటరీ సీత రామ స్వామి , జాయింట్ సెక్రెటరీ కిషోర్ , మెంబెర్స్ ఇతురులు హాజరయ్యారు.

ఏఎన్ఆర్ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం మెడికల్ క్యాంప్

గాజువాక, (విశాఖ సమాచారమ్): గాజువాక బీసీ రోడ్ మార్వెల్ స్కూల్ వెనుక ఆలయ ప్రాంగణంలో ఏఎన్ఆర్ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం మెడికల్ చెకప్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి గాజువాక అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ విశాఖపట్నం విమానాశ్రయ సలహాదారుల కమిటీ సభ్యులు కరణంరెడ్డి నరసింగరావు ప్రారంభించారు. నరసింగరావు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అని ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేస్తున్న ఏఎన్ఆర్ హెల్పింగ్ హాండ్స్ సంస్థను అభినందించారు .రక్తదాతలకు సర్టిఫికెట్ ,జ్ఞాపికలను ,సంస్థను అందజేసి అభినందించారు.కార్యక్రమంలో ఆమ్ముజ్డ్ బ్యాంక్ సభ్యులు వినోద్ బాలు ,మాజీ కౌన్సిలర్ 74 వార్డు అధ్యక్షులు పేర్ల సత్య రావు ,సీనియర్ నాయకులు బాబా క్రీను ,కోదూరు లక్ష్మినారాయణ ,నిర్మల కిషోర్ , విజయలక్ష్మి ,నంధ్య ,రాహుల్ ,రంజిత్ ,తదితరులు పాల్గొన్నారు.

గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి అమర్నాథ్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వచ్చే నెల మూడు, నాలుగు తేదీలలో విశాఖలో జరగునున్న గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సు ఏర్పాట్లను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ, పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ కరికాల వలవన్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ సృజన తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ, 25 దేశాల నుంచి పారిశ్రామిక ప్రముఖులు హాజరవుతున్నారని, ఈ సమ్మిట్ లో పాల్గొనేందుకు 7,500 మంది ఇప్పటివరకు రిజిస్టర్ చేయించుకున్నారని తెలిపారు. వీరందరికీ తగిన ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అని చెప్పారు.

రాష్ట్రంలోని ఉన్న వనరులు, నరశిక్యత ప్రభుత్వ పారిశ్రామిక విధానాన్ని పారిశ్రామికవేత్తలకు వివరించడంతో పాటు, పెద్ద ఎత్తున పెట్టుబడులు రాబట్టాలని ముఖ్యమంత్రి యోచిస్తున్నట్టు జగన్ మోహన్ రెడ్డి ఆయన చెప్పారు. ఈ సమ్మిట్ ద్వారా రెండు లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను రాబట్టాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు మంత్రి అమర్నాథ్ చెప్పారు.

నేడే వైయస్సార్సీపి అత్యవసర సమావేశం

శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పార్టీ నేతలతో అత్యవసర సమావేశాన్ని ఈనెల 28న ఉదయం 9.30 గంటలకు నిర్వహిస్తున్నామని పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం నగరం 80 అడుగుల రోడ్డులో గల ఆనందమయి ఫంక్షన్ హాల్ లో ఈ సమావేశం జరగనుందని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎంఎల్సీ అభ్యర్థి నర్తు రామారావు, ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ ఎంఎల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపు కోసం వ్యూహాన్ని ఖరారు చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశానికి ప్రాంతీయ సమన్వయకర్త, జిల్లా ఇన్చార్జి మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లాలోని మంత్రులు, ఎంఎల్సీలు, శాసనసభ్యులు, నియోజకవర్గాల పరిశీలకులు, జిల్లా పరిషత్ చైర్పర్సన్ హాజరై తగిన సూచనలు చేస్తారని తెలిపారు. అందువల్ల ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాకు చెందిన పది అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని వైఎస్ఆర్ సీపీ జెడ్పీటీసి సభ్యులు, ఎంపీటీసీలు, కార్పొరేషన్, మున్సిపాలిటీల చైర్మన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, నియోజకవర్గాల వారీగా వివిధ విభాగాల ప్రతినిధులు తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరు కావాలని కృష్ణదాస్ కోరారు.

ఒకరి రక్తదానంతో ముగ్గురికి ప్రాణదానం

శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): ఒకరి రక్తదానంతో ముగ్గురికి ప్రాణదానం చేయవచ్చని, విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించడం స్ఫూర్తిదాయకమని జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ పి.జగన్మోహనరావు కొనియాడారు. యువత దీన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక పి.ఎన్. కాలనీలో గల న్యూ సెంట్రల్ స్కూల్ నందు పాఠశాల విద్యార్థులచే నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానంపై విద్యార్థులే వారి తల్లితండ్రులు, బంధువులు రక్తదానం చేసేలా అవగాహన కల్పించడం స్ఫూర్తిదాయకమన్నారు. సుమారు 300 మంది రక్త దానం చేయడం ఆనందదాయకమన్నారు. రక్తదానం చేయడం వలన ఆనారోగ్యం పాలవుతారనే అపోహలు విడనాడాలని, ఆరోగ్యవంతులైన వారు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని స్పష్టం చేశారు, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్త దానం చేసి రక్త నిల్వలు పెంపొందించేం దుకు సహకరించాలన్నారు. అనంతరం రక్తదాతలకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కొందరు విద్యార్థులు 10 నుండి 20 మంది వరకు రక్తదాతలను తీసుకువచ్చారని, ఇదే స్ఫూర్తితో మరింత మంది ముందుకు వచ్చేలా అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రక్తదాన శిబిరానికి రెడ్ క్రాస్ సంస్థ కార్యదర్శి బలివాడ మల్లేశ్వరరావు, గాంధీ మందిర వ్యవస్థాపక సభ్యులు ఎం.వి.ఎస్.ఎస్ శాస్త్రి, నిక్కు అప్పన్న, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు 3వ విడత రైతు భరోసా - పి.ఎం.కిసాన్ నిధులు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పి.ఎం.కిసాన్ - రైతు భరోసా 3వ విడత నిధులు విడుదల మంగళ వారం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్ తెలిపారు. ఈ మేరకు సోమ వారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో 1,39,505 మంది రైతులకు రూ.29.57 కోట్లు జమ కానుందని ఆయన పేర్కొన్నారు. 1,15,349 మంది రైతులకు రూ.23.46 కోట్లు, 2,572 మంది కౌలుదారులకు రూ.72 లక్షలు, 19,658 మంది అటవీ పట్టాలు పొందిన గిరిజన రైతులకు రూ.3.95 కోట్లు, కొత్తగా దరఖాస్తు చేసుకున్న రైతులు 1926 మందికి రూ.1.45 కోట్లు జమ అవుతుందని ఆయన చెప్పారు.

ఉత్తరాంధ్ర పట్టభద్రుల వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్కు అత్యధిక మెజారిటీతో గెలిపించాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి పట్టభద్రుల ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా సీఎం వైఎస్ జగన్ నిర్ణయించిన సీతంరాజు సుధాకర్ పోటీ చేయనుండగా వచ్చే నెల మార్చి13వ తేదీన జరగబోవు పట్టభద్రులు ఎన్నికలలో మన ప్రాంతం నుంచి అత్యధిక మెజార్టీ కట్టబెట్టి గెలిపించు కునేందుకు ఆదివారం నాడు పార్వతీపురం క్యాంప్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు అధ్యక్షతన మండల ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి ఎన్నిక కవరత్తుపై సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో నమోదు అయిన పట్టబద్రులు ప్రతి ఒక్కరినీ గుర్తించి వారి ఇంటింటికి వెళ్లి వారిని ప్రత్యక్షంగా కలుసుకొని విరతించి వారికి ప్రచార కరపత్రాలను అందచేసి 1 వ ప్రాధాన్యత ఓటు మన అభ్యర్థికి వేసి తప్పక గెలిపించుకోవాలని కోరుతూ ప్రచారం బోరుగా నిర్వహించాలని, ఈ విజయంతో మన ప్రాంత ప్రజల పరిపాలన రాజధాని ఆకాంక్షను తెలియచేసెలా, మన సీఎం వైఎస్ జగన్ కి పూర్తి మద్దతు అందించేలా మనమంతా కృషి చేయాలని అని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ సిద్ద జగన్నాధ రావు, పార్టీ అధ్యక్షులు బోమ్మి రమేష్, వైసీపీ సీనియర్ నాయకులు బలగ నాగేశ్వరరావు, బి కృష్ణమూర్తి, జనియేస్ కస్సినర్ బి వానుదేవరావు, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయం కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఈ 5 ఆహారాలు తీసుకుంటే హార్ట్ ఎటాక్, స్ట్రోక్ ముప్పు తగ్గుతుంది..!

మన శరీరంలో రక్తప్రసరణ సక్రమంగా ఉంటే అన్ని అవయవాలు ఆరోగ్యంగా ఉంటాయి. ముఖ్యంగా మెదడుకు, గుండెకు రక్త ప్రసరణ బాగా జరిగితేనే.. ఎప్పుడూ చురుగ్గా పనిచేస్తాయి. బ్లడ్ సర్క్యులేషన్ తగ్గినా, రక్తనాళాలలో అడ్డంకులు ఏర్పడినా.. వాటి పనితీరుపై ప్రభావం పడుతుంది. మెదడు, గుండె సమస్యలతో బాధపడేవారికి.. రక్తం గడ్డకట్టకుండా ఉండటానికి వైద్యులు బ్లడ్ థిన్నర్స్ ప్రిస్క్రైబ్ చేస్తూ ఉంటారు. ఈ ఔషధాల మాదిరిగానే, మన ఇంటి కిచెన్‌లోనూ న్యాచురల్ బ్లడ్ థిన్నర్స్ మనకు లభిస్తాయి. ఇవి రక్తం చిక్కపడకుండా నియంత్రిస్తాయి, రక్త ప్రసరణను మెరుగు పరుస్తాయి. ఇవి మన ఆహారంలో తీసుకుంటే.. గుండె సమస్యలు, గుండె పోటు, స్ట్రోక్ వంటి సమస్యలకు నుంచి రక్షణ లభిస్తుందని అన్నారు.

వెల్లుల్లి.. పుడ్ పైప్స్, బయోటెక్నాలజీ అధ్యయనం ప్రకారం వెల్లుల్లిలో యాంటీథ్రాంబోటిక్ లక్షణాలు ఉంటాయి. ఇవి శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. రక్తం గడ్డకట్టడాన్ని నివారిస్తుంది. అందుకే.. వెల్లుల్లిని న్యాచురల్ ఆస్పిరిన్ అని కూడా పిలుస్తారు. వెల్లుల్లిని మన ఆహారంలో తరచుగా తీసుకుంటే.. రక్తం చిక్కపడకుండా ఉంటుంది. రక్తనాళాలు, గుండెలో అడ్డంకులను నివారిస్తుంది. మీ ఆహారంలో, పాలలో, కాల్చిన వెల్లుల్లిని తీసుకున్నా మంచిదే. వెల్లుల్లిలోని యాంటీబయాటిక్, యాంటీమైక్రోబయల్ లక్షణాలు అనేక అనారోగ్యాల నుంచి మిమ్మల్ని రక్షిస్తాయి.

ఉల్లిం.. ఉల్లిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తంలో గడ్డలు ఏర్పడకుండా నిరోధిస్తాయి. ఉల్లిలోని సాలిసైలేట్ యాసిడ్ సహజ బ్లడ్ థిన్నర్స్‌లా సహాయపడతాయి. వీటిని ఆస్పిరిన్ సాలిసైలేట్, ఎసిటైల్సాలిసిలిక్ యాసిడ్ అని కూడా పిలుస్తారు. ఉల్లి తేనెలో నానబెట్టి తీసుకుంటే మంచిదన ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు. ఉల్లి రక్తప్రసరణ సక్రమంగా జరిగేలా చూసుకుంటుంది. ఇది స్ట్రోక్, హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకుంటుంది.

పసుపు.. పసుపు యాంటిసెప్టిక్, దీనిలోని కర్కుమిన్ రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. రక్తం గడ్డకట్టకుండా చూసుకుంటుంది. రక్తనాళాల్లో పేరుకుపోయిన ఫలకాన్ని తొలగించే శక్తి పసుపుకు ఉంది. పసుపులో యాంటీ మైక్రోబియల్, యాంటీ కోగ్యులెంట్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. రక్తం గడ్డకట్టకుండా నిరోధించడంలో పసుపు సహాయపడుతుంది. మీ ఆహారంలో పసుపు చేర్చుకోండి. రోజు పాలలో చిటికెడు పసుపు వేసుకుని తాగితే మంచిది.

ఉలవలు.. ఉలవలు.. వీటిని పప్పులుగానూ మాత్రమే పెడతారని చాలా మంది అనుకుంటారు. కానీ ఇవి మన డైట్‌లో చేర్చుకుంటే ఎంతో మేలు జరుగుతుంది. ఉలవలు పెద్దపేగులో మంచి బ్యాక్టీరియాను పెంచుతాయి. వీటిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది రక్తనాళాలు మూసుకుపోకుండా చూసుకుంటుంది.దీనిని ఫ్రీబయోటిక్ అంటారు. ఉలవల్లో ఫినాలిక్ సమ్మేళనాలు ఉంటాయి. ఇది కొలెస్ట్రాల్ కరగడానికి సహాయపడుతుంది. ఇవి లిపోజెనిక్ ఫైల్ ఏర్పడటాన్ని తగ్గిస్తుంది. ఉలవలతో చారు, వలడలు చేసుకుని తినవచ్చు. వీటి మొలకలతోనూ కర్రీ చేసుకుని ఎంజాయ్ చేయవచ్చు.

పదార్థాలు మీ ఆహారంలో తీసుకుంటే రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. రక్తంలో అడ్డంకులు ఏర్పడవు. మయోకార్డియల్ ఇన్‌ఫ్రాక్షన్ నివారించవచ్చు.

ప్రాసెస్ చేసిన పుడ్ ఎడా పెడా తినేస్తున్నారా? అయితే దీని అనర్థాలు ఏంటో తెలిస్తే షాకే..!

ప్రస్తుత కాలంలో ఎక్కడ చూసినా ప్రాసెస్ చేసిన పుడ్స్ విరివిగా కనిపిస్తూ ఉన్నాయి. అయితే వీటిని తీసుకుంటే, ప్రమాదం బారిన పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంతేకాదు మునలితనం కూడా చాలా త్వరగా వస్తుందని, క్యాన్సర్ సహా పలు వ్యాధులు వచ్చే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా ప్రాసెస్ చేసిన ఆహారాల్లో ఎక్కువగా చెడ్డ ఎత్తున నిల్వ ఉంచేందుకు రసాయనాలను వాడుతూ ఉంటారు. ఇది హార్మోన్లను ప్రభావితం చేస్తూ ఉంటాయి. ముఖ్యంగా కూల్ డ్రింకులు, ప్యాక్ చేసిన చిరుతిళ్లు, అలాగే పలు రకాల స్నాక్స్, చీజ్, ప్రాసెస్డ్ క్రీం, బటర్ వంటివి తీసుకోవడం ద్వారా జబ్బుల బారిన పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

మునలితనం త్వరగా వస్తుంది: ప్రాసెస్ చేసిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల వయసు పైబడిన వారిగా కనిపిస్తారు. ఇటీవలి అధ్యయనం ప్రకారం, ప్రాసెస్ చేసిన ఆహారం ,పెరుగుతున్న వయస్సుకు మధ్య సంబంధం ఉందని తేలింది. అల్ట్రా-ప్రాసెస్డ్ పుడ్స్‌లో చక్కెర, నూనెలు, పిండి పదార్థాలు, కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. వీటిని ఎక్కువ రోజులు తీసుకోవడం వల్ల వయసు పైబడిన వారిలా కనిపిస్తారు. ప్రతిరోజూ ప్రాసెస్ చేసిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల వయస్సును పెంచేక్రోమోజోమ్ టెలోమియర్ ను ప్రోత్సహిస్తుంది. బదులుగా పండ్లు, కూరగాయలతో కూడిన ఆహారం తీసుకుంటే దీర్ఘకాలిక అనారోగ్యాల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. 2020లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం, అధికంగా ప్రాసెస్ చేసిన ఆహారాలు చక్కెర, ఉప్పు, కొవ్వు , పిండి పదార్థాలతో నిండి ఉంటాయి. వాటిని తీసుకోవడం ద్వారా, మీరు నడి వయస్సు నుచే వృద్ధులుగా కనిపించడం ప్రారంభిస్తారు.

ఊబకాయం: ప్రాసెస్డ్ ఫుడ్‌లో ఉండే కృత్రిమ చక్కెర ఊబకాయం సమస్యను పెంచుతుంది. కొన్నిసార్లు పీటి వినియోగం దీర్ఘకాలిక వ్యాధులను కూడా ఆహ్వానించవచ్చు. ప్రాసెస్ చేసిన ఆహారాలలో చక్కెరను ఎక్కువగా ఉపయోగిస్తారు. కార్న్ సిరప్, ఫ్రక్టోజ్, గ్లూకోజ్, సుక్రోజ్, మాల్టోస్ లాంటి ఇతర చక్కెరలను కూడా ఉండవచ్చు. రోజువారీ ఆహారంలో 10 శాతానికి మించిన చక్కెరలు శరీరానికి హానికరం.

మెటబాలిక్ సిండ్రోమ్: ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాల్లో మెటబాలిక్ సిండ్రోమ్‌తో కూడా సంబంధం కలిగి ఉంటుంది. ఇది అనేక ప్రమాద కారకాలను ఉత్పత్తి చేస్తుంది. ఇది గుండె జబ్బులు , టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని పెంచుతుంది. మెటబాలిక్ సిండ్రోమ్ వంటి అనేక సమస్యలకు దారితీస్తుంది.

ఇన్ఫ్లమేటరీ బౌల్ సిండ్రోమ్: ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకుంటే ఇన్ఫ్లమేటరీ బౌల్ సిండ్రోమ్ వ్యాధి వచ్చే అవకాశం ఉంది. దీనిని క్రోన్ వ్యాధి లేదా అల్సరేటివ్ కొలిటిస్ అని కూడా అంటారు. ప్రాసెస్ చేసిన ఆహారాలలో ఉండే రసాయనాల ప్రభావంతో వల్ల ఈ వ్యాధి వస్తుంది. ఉదాహరణకు, బ్రెడ్, పీనట్ బటర్, కేక్ మిక్స్‌లు, సలాడ్ డ్రెస్సింగ్‌లు, సాసేలు, పెరుగు, పుడ్డింగ్, ప్రాసెస్ చేసిన చీజ్, ఐస్ క్రీం , డెజర్లలు మొదలైన ప్రాసెస్ పుడ్స్ అదే పనిగా తింటే ఇన్ఫ్లమేటరీ బౌల్ సిండ్రోమ్ వచ్చే ప్రమాదం ఉంది.

వైజాగ్ 82%, హైదరాబాద్ 76% మంది విటమిన్ డి లోపంతో బాధపడుతున్నారు

మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి విటమిన్ డి చాలా ముఖ్యం. ఈ విటమిన్ లోపం వల్ల శారీరక సమస్యలే కాదు, విటమిన్ డి లేకపోవడం వల్ల మానసిక సమస్యలు కూడా తలెత్తుతాయి. శరీరానికి కావల్సిన కార్బోహైడ్రేట్ తో పాటు మినరల్స్ (%వీఅవతీఖ్రి%), విటమిన్స్ సక్రమంగా అందినపుడే ఆరోగ్యంగా ఉంటారు. దేశంలోని పెద్ద పెద్ద నగరాల్లో ఏసీ కార్యాలయ ఉద్యోగులు పెరిగిపోవడంతో ప్రజలు డి విటమిన్ లోపంతో బాధపడుతున్నారు. భారతదేశంలోని 27 నగరాల్లో నిర్వహించిన 2.2 లక్షల మందికి సైగ పరీక్షల డేటా ప్రకారం, హైదరాబాద్ జనాభాలో 76 శాతం మంది విటమిన్ డి లోపంతో బాధపడుతున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. నివేదికల ప్రకారం హైదరాబాద్‌లో 76%, విశాఖపట్నంలో 82% మంది డి విటమిన్ లోపంతో బాధపడుతున్నారు. వైజాగ్‌లో జాతీయ సగటు కంటే డి విటమిన్ లోపం ఎక్కువగా ఉండగా, హైదరాబాద్‌లో 76% గా ఉంది.

విటమిన్ డి యొక్క అతి ముఖ్యమైన మూలం సూర్యరశ్మి అని మీకు తెలుసు, ఆటువంటి పరిస్థితిలో, నేటి జీవనశైలి కూడా విటమిన్ డి లోపానికి ప్రధాన కారణం కావచ్చు. ఏడాది పొడవునా సూర్యుడు ప్రకాశించే దేశం మనది. ఇటువంటి ఉష్ణమండల దేశంలో, జనాభాలో నాలుగింట మూడు వంతుల మంది విటమిన్ డి లోపంతో బాధపడుతున్నారనే విషయం ఆందోళన కలిగిస్తోంది. సూర్యరశ్మి విటమిన్ డి కి అతిపెద్ద ఆధారం. అయితే కొన్ని ఆహార పదార్థాలు కూడా తక్కువ మొత్తంలో విటమిన్ డిని అందిస్తాయి.

డిజిటల్ హెల్త్ ప్లాట్‌ఫారమ్ ప్రకారం డిజిటల్ హెల్త్ ప్లాట్‌ఫారమ్, టాటా 1ఎంజి ల్యాబ్స్ గణాంకాల ప్రకారం దేశంలోని 27 నగరాల్లో 2.2 లక్షల మందిపై నర్వే నిర్వహించాయి. అందుబాటులో ఉన్న డేటా ప్రకారం, జనాభాలో దాదాపు 76% మంది విటమిన్ డి లోపంతో బాధపడుతున్నారని తేలింది. మొత్తంగా 79 శాతం మంది పురుషులు వారి శరీరంలో విటమిన్ డి కావాల్సిన స్థాయి కంటే తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. ఇక స్త్రీలలో ఈ లోపం 75%గా ఉంది. సమాచార ప్రకారం, విటమిన్ డి లోపం ఉన్నవారి సంఖ్య సూరత్ మరియు వడోదరలో ఎక్కువగా ఉంది. సూరత్‌లో 88%, వడోదరలో 89% మంది విటమిన్ డి లోపంతో బాధపడుతున్నారు. ఇది కాకుండా, ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో 72 శాతం మంది ఈ విటమిన్ లోపం ఉన్నట్లు గుర్తించారు.

యువతలో లోపం ఎక్కువగా ఉంది.. జాతీయ సగటుతో పోలిస్తే, ఆసక్తికరంగా, యువకులు విటమిన్ డి లోపంతో ఎక్కువగా ప్రభావితమవుతున్నట్లు తేలింది. దీని ప్రాబల్యం 25 ఏళ్లలోపు 84% మంది, 25-40 ఏళ్ల వయసు వారిలో 81% ఉంది. తెలుగు రాష్ట్రాల్లో విశాఖపట్నం , హైదరాబాద్‌లోనూ వివరాలు సేకరించారు. వైజాగ్‌లో జాతీయ సగటు కంటే డి విటమిన్ లోటు ఎక్కువగా ఉండగా, హైదరాబాద్‌లో 76 శాతం ఉంది.

కరోనా తర్వాత : కోవిడ్ కారణంగా లాక్డౌన్లో విటమిన్-డి లోపం మరింత పెరిగిందని తెరపైకి వచ్చింది. అదే సమయంలో, లాక్‌డౌన్‌తో పాటు కాలుష్యం మరియు డైట్‌లో జంక్ పుడ్‌ను చేర్చుకోవడం వల్ల ప్రజల శరీరంలో విటమిన్-డి లోపానికి కారణమని నిపుణులు అంటున్నారు. చాలా మంది యువత పౌష్టికాహారం తీసుకోవడం లేదు. వైద్యుల అభిప్రాయం ప్రకారం, మన శరీరంలో విటమిన్-డి పరిమాణం 75 నానో గ్రాములు ఉంటే అది సరైనదిగా పరిగణించబడుతుంది. అదే సమయంలో, అంతకంటే తక్కువ ఉన్న వ్యక్తులు విటమిన్ డి లోపం బాధితులుగా పరిగణించబడతారు.

విటమిన్ డి ప్రాముఖ్యత... సూర్యరశ్మి నుండి విటమిన్ డి లభిస్తుంది.ఈ విటమిన్ మన శరీర చర్మంపై సూర్యకిరణాల ద్వారా తయారవుతుంది. శరీరంలో పెరుగుదల, అభివృద్ధి, జీవక్రియ, రోగనిరోధక శక్తి, ఎముకల ఆరోగ్యం, మానసిక ఆరోగ్యానికి , కండరాలను బలోపేతం చేయడానికి విటమిన్ డి చాలా అవసరం. ఎముకల ఆరోగ్యానికి అవసరమైన కాల్షియం, ఫాస్పరస్ వంటి ఖనిజాలు, తీసుకునే ఆహారం నుండి శరీరం గ్రహించడంలో డి విటమిన్ కీలక పాత్ర పోషిస్తుంది. దీని లోపం వల్ల ప్రోస్టేట్ క్యాన్సర్, డిప్రెషన్, డయాబెటిస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్, రికెట్స్ వంటి అనారోగ్యాలు వస్తాయి. డి విటమిన్ లోపం వల్ల గుండెపోటు వచ్చే ప్రమాదాలు కూడా ఎక్కువే.

ఈ విధంగా విటమిన్ డి శరీరంలో పనిచేస్తుంది మన కండరాలు, గుండె, మెదడు మరియు రోగనిరోధక వ్యవస్థలో విటమిన్ డి గ్రాహకాలు ఉంటాయి. శరీరం విటమిన్‌ను మూత్రపిండాలు మరియు కాలేయానికి రవాణా చేస్తుంది, ఇక్కడ అది క్రియాశీల హార్మోన్‌గా మార్చబడుతుంది. ఈ రూపంలో విటమిన్ డి శరీరంలోని కాల్షియంను గ్రహించడంలో సహాయపడుతుంది. విటమిన్ డి యొక్క ప్రధాన మూలం సూర్యుడు, ఇది కాకుండా, కొన్ని ఆహారాల సహాయంతో, శరీరంలో విటమిన్ డి లోపాన్ని కూడా తీర్చవచ్చు.

విటమిన్ డి లోపానికి కారణాలు.. మారుతున్న ఆహారపు అలవాట్లు, మన శరీరానికి సరిపడా సూర్యరశ్మి తగలకపోవడం, ఇండోర్ జీవనశైలి కారణంగా విటమిన్ డి లోపాలు అధికంగా పెరిగిపోతున్నాయి. ఈ సమస్య యుక్త వయసు వారిలో చాలా ఎక్కువగా ఉంది. విటమిన్ డి-కలిగిన బలవర్ధకమైన తృణధాన్యాలు, చేపలు వినియోగం తక్కువే లోపానికి ప్రధాన కారణం. ముఖ్యంగా శీతాకాలంలో ఆహార లోపం ఉన్న మహిళల్లో డి విటమిన్ లోపాలు పెరిగిపోతున్నాయని గుర్తించారు.

విటమిన్ డి లోపం యొక్క లక్షణాలు - నిస్పృహ, విచారం - అలసట - విషయాలు మర్చిపోవడం - ఆత్మహత్య ఆలోచనలు - చింతించడం - ఆకలి లేకపోవడం వేగంగా బరువు తగ్గడం లేదా పెరగడం - నిద్రలేమి - పెరిగిన రక్తపోటు - ముఖం మరియు చేతులు ముడతలు - ఎముకలలో నొప్పి - కండరాల బలహీనత - అలసట, ఏదైనా పనిలో ఆసక్తి కోల్పోవడం - నిద్రలేమి, నిరాశ

విటమిన్ డి లోపాన్ని నివారించడం ఎలా? మన శరీరంలో విటమిన్ డి లోపాన్ని ఆహారం ద్వారా తొలగించడం కొంచెం కష్టమే. ఆహారం గురించి మాట్లాడుతూ, ఈ విటమిన్ గుడ్డు మరియు చేపల పసుపు భాగంలో కనిపిస్తుంది. అందువల్ల, ఇది ఉత్తమ మార్గం. లోపాన్ని నివారించడానికి తక్కువ దుస్తులతో ఎండలో నడవడం మరియు విటమిన్-డి యొక్క నోటి సప్లిమెంట్ తీసుకోవడం. ముఖ్యంగా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య ఎండలో విటమిన్ డి లభిస్తుంది. గుడ్డు సొనలు, కొవ్వు చేపలు, ఎర్ర మాంసం అంటే మీట్, బలవర్ధకమైన ఆహారాలతోపాటు, అవసరమైన వారు డాక్టర్ సలహాతో విటమిన్ డి సప్లిమెంట్లు తీసుకోవాలి.

డెంగ్యూ జ్వరాన్ని నివారించడానికి ఈ ఆహారాలన్నింటినీ తీసుకోండి, దోమకి మాత్రం దూరంగా ఉండండి

వర్షాకాలం తర్వాత అనుపత్రులు ఎప్పుడూ నిండి ఉంటాయి. పెద్దల నుంచి పిల్లల వరకు అందరూ అనుపత్రికి వెళ్లడానికి ప్రధాన కారణం ఫ్లు. ఈ రకమైన జ్వరానికి వాతావరణ మార్పు తరచుగా కారణమవుతుంది. అంతే కాకుండా వర్షాకాలంలో జ్వరాన్ని కలిగించడంలో దోమలు ప్రధాన పాత్ర పోషిస్తాయి. దోమల వల్ల మలేరియా, చికున్‌గున్యా, డెంగ్యూ, జికా వైరస్ మొదలైన వ్యాధులు వస్తాయి.

వాతావరణ మార్పుల వల్ల వచ్చే జ్వరాలు సాధారణంగా సరైన చికిత్సతో ఒకటి లేదా రెండు రోజుల్లో తగ్గిపోతాయి. కానీ వైరల్ లేదా పరాన్నజీవుల వల్ల వచ్చే దోమల వల్ల వచ్చే వ్యాధులు తీవ్ర నష్టాన్ని కలిగిస్తాయి. మరియు ఈ రకమైన జ్వరం చాలా కాలం పాటు ఉంటుంది. మరియు అది మిమ్మల్ని మీరు కుంగదీసే అనుభవాన్ని ఇస్తుంది కాబట్టి, మీరు శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా పెద్ద ప్రభావాన్ని ఎదుర్కొంటారు. డెంగ్యూ జ్వరం నుండి రక్షించడానికి ఆహార నియంత్రణల గురించి ఇక్కడ ఈ వ్యాసంలో చర్చిస్తాము.

డెంగ్యూ జ్వరం అనేది డెంగ్యూ వైరస్ వల్ల కలిగే ఉష్ణమండల దోమల ద్వారా సంక్రమించే వ్యాధి. ఏడిస్ దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ జ్వరం కారణంగా చాలా మంది ప్రాణాపాయ స్థితికి చేరుకుంటున్నారు.

లక్షణాలు మీకు తీవ్ర జ్వరం, తలనొప్పి, వాంతులు, కీళ్ల మరియు కండరాల నొప్పి, చర్మంపై దద్దుర్లు వంటి లక్షణాలు ఉండే, మీకు డెంగ్యూ వచ్చే అవకాశం ఉంది. కాబట్టి వెంటనే వైద్యులను సంప్రదించి నిర్ధారించుకుని సరైన చికిత్స తీసుకోవాలి.

ఇది ఎలా వ్యాపిస్తుంది? డెంగ్యూ దోమ సోకిన వ్యక్తిని కుట్టినప్పుడు, వైరస్ దోమకు వ్యాపిస్తుంది. డెంగ్యూ వైరస్ మరొక వ్యక్తి కాటు ద్వారా సోకిన వ్యక్తి యొక్క రక్తప్రవాహంలోకి ప్రవేశించి వ్యాధిని కలిగిస్తుంది.

డెంగ్యూ జ్వరాన్ని నయం చేయడానికి ఉత్తమమైన ఆహారాలు బొప్పాయి ఆకులు, దానిమ్మ, యువ నీరు, పసుపు, మెంతులు, నారింజ, బ్రకోలీ, బచ్చలికూర, కివీ పండు డెంగ్యూ జ్వర పీడితులకు మేలు చేస్తాయి. ఇది డెంగ్యూ జ్వరాన్ని చాలా వరకు నయం చేయడంలో సహాయపడుతుంది.

బొప్పాయి ఆకు బొప్పాయి ఆకులలో పపైన్ మరియు మైలాబాసిన్ వంటి ఎంజైములు ఉంటాయి. ఈ ఎంజైములు ఉబ్బరం, అజీర్ణం మరియు జీర్ణ రుగ్మతల నుండి మిమ్మల్ని రక్షిస్తాయి. పచ్చి బొప్పాయి ఆకు రసాన్ని 30 మి.లీ తీసుకోవడం వల్ల రక్త ఫలకికలు పెరుగుతాయి.

దానిమ్మ పురాతన కాలం నుండి దానిమ్మను ఆరోగ్య మరియు ఔషధ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారు. దానిమ్మలో అవసరమైన పోషకాలు మరియు ఖనిజాలు ఉన్నాయి. కాబట్టి డెంగ్యూ జ్వరంతో పోరాడే శక్తిని దానిమ్మ శరీరానికి అందిస్తుంది. ఇందులోని ఐరన్ కంటెంట్ రక్తం ఏర్పడడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. డెంగ్యూ నుండి బయటపడటానికి దానిమ్మ కూడా ఒక ముఖ్యమైన అంశం, ఎందుకంటే ఇది అవసరమైన రక్త ప్లేట్‌లెట్లను నిర్వహించడానికి సహాయపడుతుంది.

కొబ్బరి నీళ్లు డెంగ్యూ వల్ల సాధారణంగా శరీరంలో డీహైడ్రేషన్ ఏర్పడుతుంది.ఆటువంటి సందర్భాల్లో వెంటనే మంచినీళ్లు తాగడం వల్ల డీహైడ్రేషన్ భర్తీ అవుతుంది. ఇది ఎలక్ట్రోలైట్స్ మరియు శరీరానికి అవసరమైన పోషకాలను కూడా అందిస్తుంది

పసుపు క్రిమినాశక మరియు పెరుగుదల ప్రమోటర్‌గా పనిచేస్తుంది మరియు డెంగ్యూ నుండి బయటపడటానికి సహాయపడుతుంది. అలాగే పసుపును పాలతో కలిపినప్పుడు అదనపు ప్రయోజనాలు లభిస్తాయి. ఎందుకంటే పాలలోని క్యాల్షియం ఎముకలను దృఢపరుస్తుంది.

మెంతికూర మెంతులు మత్తుమందులా పని చేస్తాయి మరియు నిద్రను ప్రేరేపిస్తాయి, తద్వారా నొప్పి నుండి తాత్కాలిక ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. అంతే కాదు, అధిక జ్వరాలను సమతుల్యం చేయడానికి మెంతులు ఉపయోగించబడుతుంది, ఇది డెంగ్యూ వంటి జ్వరాలను నియంత్రించడానికి అనువైనది.

నారింజ రంగు నారింజలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మరియు విటమిన్ సి డెంగ్యూ జ్వరాన్ని దూరం చేయడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి.

బ్రోకలీలో విటమిన్ కె పుష్కలంగా ఉంటుంది, ఇది రక్తపు ప్లేట్‌లెట్లను పునరుత్పత్తి చేస్తుంది. డెంగ్యూ వ్యాధిగ్రస్తులు ప్లేట్‌లెట్ కౌంట్ తక్కువగా ఉన్నప్పుడు ఖచ్చితంగా బ్రకోలీని తీసుకోవాలి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, మినరల్స్ కూడా పుష్కలంగా ఉంటాయి.

పాలకూర ఆకుకూరల్లో ఐరన్ మరియు ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఐరన్ కంటెంట్ కారణంగా రక్త ప్లేట్‌లెట్లను పెంచడంలో కూడా ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

కివీ పండు విటమిన్ ఎ, విటమిన్ ఇ మరియు పొటాషియం కలయిక. ఈ పోషకాలు శరీరంలోని డీహైడ్రేషన్ మరియు రక్తపోటును నరిచేస్తాయి. కివీ పండులోని రాగి ఎర్ర రక్త కణాలను నిర్మించి డెంగ్యూ వ్యాధికి వ్యతిరేకంగా రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

ఈ ఆహార పదార్థాలను ముట్టుకోవద్దు డెంగ్యూ జ్వరం ప్రారంభ లక్షణాలు కనిపించిన తర్వాత వేగంగా అభివృద్ధి చెందుతుంది. మరియు అది అధిక స్థాయికి చేరుకున్నప్పుడు వైద్యుడిని సంప్రదించి సరైన చికిత్స పొందాలి. మరియు పైన పేర్కొన్న ఆహారాలను సప్లిమెంట్లుగా తీసుకోవాలి. వైద్య చికిత్సకు ప్రాధాన్యత ఇవ్వాలి. మరియు నివారించవలసిన కొన్ని ఆహారాలు క్రింద ఇవ్వబడ్డాయి

నూనె/వేయించిన ఆహారం నూనె లేదా వేయించిన ఆహారాలలో సంతృప్త కొవ్వు అధికంగా ఉంటుంది. కాబట్టి దీన్ని తినడం వల్ల అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్ వచ్చే అవకాశం ఉంది. ఇది రోగనిరోధక వ్యవస్థపై ప్రభావం చూపుతుంది మరియు వ్యాధి గుణించటానికి మార్గం సుగమం చేసినట్లు అవుతుంది. అల్బలీన్ ఆహారాలు అల్బలీన్ పుడ్స్ తినడం వల్ల కడుపులో లెక్కలేనన్ని యాసిడ్స్ ప్రవేస్తాయి. ఈ ఆమ్లాలు అల్సర్‌లకు కారణమవుతాయి.

అల్బలీన్ ఆహారాన్ని తీసుకోవడం వల్ల డెంగ్యూ జ్వరం మరియు అల్సర్ వంటి రెండు వ్యాధులకు చికిత్స పొందడం అవసరం. అలా చేయడం ద్వారా, మేము వ్యాధి నుండి కోలుకోవడానికి పట్టే సమయాన్ని పెంచిస్తాము.

కార్బొనేటేడ్ శీతల పానీయాలు దూకాఅల్సేన్ బాటిల్ శీతల పానీయాలు ఎక్కువగా కార్బొనేటేడ్ శీతల పానీయాలు. డెంగ్యూ జ్వరం సమయంలోనే కాకుండా అన్ని సమయాల్లో కార్బొనేటేడ్ శీతల పానీయాలను నివారించడం చాలా ముఖ్యం. ఎందుకంటే కార్బొనేటేడ్ శీతల పానీయాలు అధిక రక్తపోటు, అలసట మరియు కండరాల విచ్ఛిన్నానికి కారణమవుతాయి.

మాంసాహారం డెంగ్యూ జ్వరం సమయంలో మాంసాహారానికి దూరంగా ఉండాలి. ఎందుకంటే మాంసాహారంలో కొవ్వు పదార్థాలు పుష్కలంగా ఉంటాయి. జీర్ణక్రియకు అదనపు సమయం పడుతుంది. అలాగే ముడి సీటికి బదులుగా ఉడికించిన సీటిని వాడండి.

21వ వార్డు ఫోటో ఓటర్ల జాబితా ప్రదర్శన

విశాఖపట్నం, ఫిబ్రవరి-27:- రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 21వ వార్డు ఫోటో ఓటర్ల జాబితా సిద్ధం చేశామని జివిఎంసి కమిషనర్ వి రాజాబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖపట్నం నగరపాలక సంస్థ 3వ జోన్ పరిధిలోని 21వ వార్డుకు సంబంధించిన ఫోటో ఓటర్ల జాబితా రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో 3వ జోన్ కార్యాలయము, ఆర్థిక కార్యాలయము, తహసిల్దార్ కార్యాలయము, పోస్ట్ ఆఫీసు లయందు ప్రజల పరిశీలన కొరకు నోటీస్ బోర్డులో ఉంచామని, అలాగే రాజకీయ పార్టీలకు వార్డు ఫోటో ఓటర్ల జాబితా కాపీని పంపించడమైనదని ఈ సందర్భంగా తెలిపారు.

పరవాడ చిడతల బృందానికి మొదటి బహుమతి

పరవాడ, (విశాఖ సమాచారమ్): సబ్బవరం మండలం తవ్వవానిపాలెం గ్రామ దేవత జాతర సందర్భంగా జిల్లా స్థాయి చిడతల కోలాటం పోటీలను నిర్వహించగా అందులో 16 బృందాల పాల్గొనగా పరవాడ గ్రామానికి చెందిన శ్రీ సీతారామ బ్యాండ్ చిడతల బృందానికి మొదటి బహుమతి గెలుపొందినట్లు గురువు రమణజి తెలిపారు. వీరికి గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. ఈ బృందములో చుక్క నమో, సిరివురపు అక్కునాయుడు, బండారు పోతునాయుడు, కర్రి సంతోష్, పైల మురళి, కొరుపోలు నాయుడు, గోపి, నారాయణమ్మ, అరుణ మరియు పిల్లలు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హెల్త్ వర్కర్ట్ బకాయి వేతనాలు చెల్లించాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద ఫిబ్రవరి 27న కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో ఏడు నెలలుగా బకాయి వేతనాలు చెల్లించాలని ధర్నా జరిగింది. ఐ టి డి ఏ, పి ఓ కి వినతి పత్రం సమర్పిస్తూ వెంటనే బకాయి జీతాలు చెల్లించాలని యూనియన్ నాయకులు వి.ఇందిర అన్నారు అదేవిధంగా సాలూరు మండలం మామిడిపల్లి పీహెచ్సీలో బాగవలస నుండి ఎనిమిది మందినికలిపారు వారికి తొమ్మిది నెలల నుండి వేతనాలు పడలేదని అన్నారు తాము గిరిజన ప్రాంతాల్లో నిరంతరం ఆరోగ్య సేవలు అందిస్తున్నామని తమకు ఏడు నెలలుగా జీతాలు పడలం లేదని ఆందోళన ఆందోళన చెందారు పెదబొండపల్లి పీహెచ్సీలో 11 నెలలుగా వేతనాలు పడటం లేదని మామిడిపల్లి పీహెచ్సీలో ఒక ఐదుగురికి జాయినింగ్ నుండి ఇప్పటివరకు పూర్తిగా వేతనాలు పడలేదని యూనియన్ నాయకులు మేరీ అన్నారు. సిహెచ్ డబ్ల్యూ ఆశాలుగా గుర్తించి పదివేల వేతనం ఇవ్వాలని యూనిపాం, గుర్తింపు కార్మ,ఇన్సూరెన్స్ అవకాసం కల్పించాలని సిఐటియు నాయకులు జి. వెంకటరమణ అన్నారు. కమ్యూనిటీ హెల్త్ వర్కర్ట్ కు ప్రతినెల వేతనాలు వేయాలని చిన్నమ్మలు కోరారు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ వర్కర్ట్ యూనియన్ నాయకులు డి .నుమలత జి. లావణ్య ఏ .సత్యవతి పి. లక్ష్మి ఏ. భవాని బి. అన్నమ్మ పాల్గొన్నారు.

గిరిజన ఆశ్రమం విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ వసతి గృహంల్లో చదువుతున్న విద్యార్థులకు ఇంకా మెస్ చార్జీలు పెంచాలని ప్రస్తుతం పెంచిన మెస్ మెనూ చార్జీలుపెంచాలని గిరిజన విద్యార్థి సంఘం నాయకులు పల్లా నుకేష్, వెంకటరమణ, అజయికుమార్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలి చాలని మెస్ చార్జీలు పెంచినట్లు ప్రకటించడం దారుణం అని నిత్యావసర ధరలు బాగా పెరగడం వలన సరుకులు కొనుగోలుకు లేని పరిస్థితి ఉంటుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నామ మాత్రంగా మెస్ చార్జీలు పెంచింది. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన మెనూ కు ఈ డబ్బులు ఏ మాత్రం సరిపోదు అని ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో గిరిజన విద్యార్థులు పార్వతీపురం సీతంపేట పాడేరు ఐటిడిఏ పరిధిలో వసతి గృహాల విద్యార్థులు అనారోగ్యంతో బిక్షకాహారం లేక రక్త హీనత గురిఅయ్యి మరణిస్తున్నారన్నారు.విద్యార్థులకు హాస్టళ్లలో బిక్షకాహారం అందాలంటే మెనూ మెస్ చార్జీలు పెంచాలని ఇప్పటికే దగ్గర ఆరు నెలలు కావస్తున్నా డైట్ బిల్లులు బకాయిలు లేక వసతి గృహ సిబ్బందిలు శతమత అవుతున్నారు మెస్ చార్జీలు పెంచాలని డైట్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

విద్యావంతుడైన చిరంజీవి గెలిపించండి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): నాలుగు సంవత్సరాల పాలనలో జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగ యువకులను, విద్యావంతులను, కాంట్రాక్టు ఉద్యోగులను ముమ్మాటికి నట్టేట ముంచేసారు. ప్రతిభకు పట్టం కట్టి ప్రతిభావంతుడు అయిన వేపాడ చిరంజీవిరావు శాసనమండలికి పంపడం ద్వారా ఆయన మన తరపున గొంతు విప్పి పోరాడడానికి అవకాశం ఉంటుందని జిల్లా అధ్యక్షులు జగదీష్ అన్నారు.ఈ సమాజం చాలా ఇబ్బందులను ఎదుర్కొంటుందని దానికి గల కారణం ఆశాంతిని రగిలించే చెడ్డ వ్యక్తులు కాదు మంచి వ్యక్తుల మౌనం అన్న నిపోలియన్ మాటలు ఈనాటి నవ్యాంధ్రప్రదేశ్ లోని జగన్ రెడ్డి పాలనలో పరిస్థితులకు సరిగ్గా సరిపోతున్నాయని ఈ విషయం పరిస్థితిని అధిగమించడం ఒక్క తెలుగుదేశం పార్టీకే సాధ్యమని ఆయన తెలిపారు. ప్రతిభావంతులు, విద్యార్థులు, యువజనులు ఉపాధ్యాయులు, విశ్రాంతి ఉద్యోగులు ప్రస్తుత పని చేస్తున్నటువంటి ఉద్యోగులు మేధావి వర్గం అందరూ ఆలోచించి మేధస్సుకి ప్రతిభకు పట్టం కట్టండని జగదీష్ యువతరానికి పిలుపునిచ్చారు. సోమవారం తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలిఅభ్యర్థి వేపాడ చిరంజివి రావు విజయాన్ని కోరుతూ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు జగదీష్ అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అనుబంధ సంస్థల కన్వినర్లు ముఖ్యులతో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు.భోజన విరామ సమయంలో గాంధీనగరం జీవీఎంసీ హైస్కూల్ , సంయుక్త జూనియర్ కళాశాల అధ్యాపకులను కలిసి తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి చిరంజివి రావుకి తమ విలువైన ఓటును వేయవలసిందిగా జగదీష్ అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో కాండ్రేగుల నత్యనారాయణ, బుద్ద కాశి విశ్వనాథ్, సూరే నతీష్, బొడ్డేడ మురళి ,వేదుల సూర్యప్రభ ,కోట్ని రామకృష్ణ ,దొడ్డి జగదీష్ ,మళ్ళ గణేష్ ,సాలాపు నాయుడు విల్లూరి రమణబాబు మళ్ళ శివన్నారాయణ ,దూలం ప్రసాద్ ,మారిశెట్టి శంకర్రావు ,కుప్పిలి జగన్మోహన్, బోడి వెంకట్రావు, దాడి పీర వెంకట అప్పారావు, చదరం శివ పెంటకోట వరప్రసాద్ బుద్ద భువనేశ్వరరావు నమ్మిటి రామకృష్ణ గుర్రాల వాసు విల్లూరి రమణబాబు కర్రి మల్లేశ్వరరావు జామిరాజు పాలిమేర నాయుడు, షేక్ ఖాదర్ ,బర్రికాన శ్రీనివాసరావు బుద్ద విశ్వనాథం మళ్ళ అచ్చయ్య పీలా శ్యామ్, పాలిమేర నాయుడు, గొర్లె సూకరాజు పెంటకోట శివరాం బొడ్డేడ సూకరాజు కాండ్రేగుల సత్యనారాయణ రీసు అప్పలాచారి బుద్ద కాశి విశ్వనాథ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే మధ్యాహ్నం భోజనం కార్మికుల మెస్ చార్జులు పెంచాలి :ఏఐటీయూసీ రాష్ట్ర నేత కోన. లక్ష్మణ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే మధ్యాహ్నం భోజనం కార్మికుల మెస్ చార్జీలు పెంచాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు, అనకాపల్లి జిల్లాసమితి కన్వినర్ కోన. లక్ష్మణ కోరారు.సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరుకు అనకాపల్లి, ఆర్. డి. వో చిన్ని. కృష్ణ కు వినతపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలో వంట ఏజెన్సిలను నడుపుతున్న కార్మికులు కు ఇప్పటికీ సరైన గుర్తింపు లేదన్నారు. ఒక పక్క పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచక పోవడం తో . చాలీ చాలని మెస్ ఛార్జ్ లతో ఏజెన్సీలను నడపలేక యిబ్బందులు పడుతున్నారు. గత సంవత్సరం జూలై నుండి ఇప్పటివరకు మూడుసార్లు మెనూ రాష్ట్ర ప్రభుత్వం మారుస్తూ వస్తుందని . జగనన్న గోరుముద్ద పథకంలో ఎప్పటికప్పుడు కొత్త మెనూ రాష్ట్ర ప్రభుత్వం మెనూ పెంచుతూ పోవడం వల్ల మధ్యాహ్నం కార్మికుల మీద విపరీతమైన భారం పడుతుందిని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లాలో కొన్ని చోట్ల తీవ్రమైన రాజకీయ ఒత్తిడి లకు గురి చేస్తూ తలవింపుకు పాల్పడుతున్నారు.ఇప్పుడు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం రాజమాల్ ప్రవేశపెడుతుంది పెట్టడం మంచిదే కానీ దీని అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలి. దీనివల్ల కార్మికులపై అధిక భారం పడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఎంత మెనూ పెంచిన మెనూ ప్రకారం విద్యార్థుల మెస్ ఛార్జీలు కూడా పెంచాలని డిమాండ్ చేస్తున్నాము. ప్రస్తుతం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఒక్కొక్క విద్యార్థికి 30 రూపాయలు మెస్ చార్జీలు ఇవ్వాలని, కనీస వేతనం పదివేల రూపాయలు జీతం పెంచాలని, నట్టిడి కింద గ్యాస్ ప్రభుత్వమే ఏజెన్సీలకు సరఫరా చేయాలని, నారు నేడు రెండో విడతపథకం లో వంట పెడ్డను నిర్మించి ఇవ్వాలని., ఇచ్చిన మెనూ ప్రకారం వంట సామాగ్రిని ప్రభుత్వం వెంటనే సరఫరా చేయాలని అతి ప్రమాదమైన వంట దగ్గర పనిచేస్తున్న కార్మికులకు భద్రతాకల్పించి, వాళ్లకి ఈఎసి, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నాము. రాష్ట్ర ప్రభుత్వం రాగిజావ ఉదయం 8:45 నిమిషాలకు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది ఆ సమయం కూడా మార్చాలని ఉదయం 11 గంటలకు పెట్టే విధంగా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట యేలిపే రాజ బాబు, వాయిబోయిన. శేఖర్, కోన. సూకరాజు పాల్గొన్నారు.

మంత్రి అమర్నాథ్ పట్టణ సమస్యలపై దృష్టి పెట్టాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లిని మంత్రి అమర్నాథ్ గాలికి వదిలేయడం అన్యాయమని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ విల్లూరి పైడారావు ఆవేదన వ్యక్తపరిచారు. నాలుగేళ్ళ గడిచినా నియోజకవర్గం లో చెప్పుకునేంత అభివృద్ధి లేదు, ప్రజలకు తాగటానికి శుద్ధి చేసిన నీరు లేదు, రోజుకు ఒక గంట కూడా రాని మున్సిపల్ కొళాయిలు, పెరిగిన దోమలు , పూర్తిస్థాయి హెల్త్ ఆఫీసర్ లేని అనకాపల్లి మున్సిపల్ జోన్, పట్టణంపై పూర్తిగా అవగాహన లేనినచివాలయ సిబ్బందికి అప్పచెప్పి అధికార పార్టీ నాయకులు చుట్టూ తిరుగుతున్న మున్సిపల్ అధికారులు, ఇది అనకాపల్లి పరిస్థితి అన్నారు. కాలువలలోపూడికలు తీయించారు పట్టణంలో ఎక్కడ చూసినా విపరీతంగా పెరిగిపొయిన కుక్కల బెడద అన్ని రకాలుగా బాధపడుతున్న పట్టణ ప్రజలు పట్టించుకోని ప్రజాపతినిధులు మున్సిపల్అధికారులు

గతంలో మున్సిపల్ అధికారులు ఉదయం 6 గంటలకు ప్రతి వార్డులో పర్యటించి సమస్యలు తెలుసుకునేవారు ఆ పరిస్థితి ఇప్పుడు ఎక్కడ కనబడటం లేదన్నారు.మంత్రి అమర్నాథ్ పట్టణ సమస్యలపై మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేయలేదన్నారు.

ఎస్ఎఆర్ వైద్యాలయం పరిస్థితి మరింత దయానియంగా ఉందన్నారు. రోగుల కోసం స్కానింగ్ లేదు .సిటీస్కాన్ లేదు, రక్తపరీక్షలు లేవు.

గతంలో ఏదైనా విషయం చెప్తే అధికారుల నుంచి గాని ప్రజాప్రతినిధులనుంచి స్పందన ఉండేదని పూర్తిగా అది ఇప్పుడు కరువైందని సమస్యలు చెప్పినా పట్టించుకునే నాధుడే లేరని పైడారావు ఆవేదన వ్యక్తపరిచారు

రైతుల గురించి అయితే చెప్పనవసరం లేదు సాగునీరు లేదు , శారద గ్రోయిన్స్ మరమత్తులు, పంటకాలలో పూడికతీతలులేవు అన్నారు.

ఇప్పటికైనా ప్రజల అవసరాలను గుర్తించి ప్రజా సంఘాలతో మంత్రి అమర్నాథ్ సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి చొరవచూపాలని పైడారావు ప్రకటనలో కోరారు.

ఘనంగా ముగిసిన శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి తీర్థ మహోత్సవాలు

రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలంలో మేజర్ పంచాయతీ కొత్తకోట గ్రామం లో వెంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి తీర్థ మహోత్సవాలు ఘనంగా ముగిసాయి. శుక్రవారం, శనివారం, ఆదివారం,మూడు రోజులు పాటు స్వామి వారికి సిందూరం తో విశేష పూజలు నిర్వహించడం జరిగింది.ఈ తీర్థ మహోత్సవాలు కీ ఆలయ చైర్మన్ కేదారి శెట్టి గున్నజి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. తీర్థ మహోత్సవం లో భాగంగా ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మ శ్రీ ఆలయం కీ వచ్చి



స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ మైనేజ్ కేదారి శెట్టి గున్నజి, వైస్సార్సీపీ నాయకులు ఎమ్మెల్యే కు స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అలాగే ఈ కార్యక్రమంలో డీసీఎమ్ఎస్ డైరెక్టర్ గుమ్ముడు సత్య దేవ్, గ్రామ సర్పంచ్ కోన లోవరాజు, వైస్ సర్పంచ్ పండల దేవా, వైస్సార్సీపీ జిల్లా సోషల్ మీడియా కో - కన్వినర్ దంట్లు నాగ సీత లక్ష్మి, మండల బూత్ కన్వినర్ వెళ్ళంక శ్రీనివాస్, లకు మరియు గ్రామ కన్వినర్లు, వార్డ్ మెంబర్లు కు ఆయా పార్టీ ముఖ్య నాయకులకు పరిసర ప్రాంతాలు కు చెందిన సర్పంచులకు, సచ్యాయి మేశ కళాకారులూ కీ గృహపారదులు కు,ఆలయ చైర్మన్ కేదారి శెట్టి గున్నజి శాలువాతో సత్కరించారు.

డ్రాగన్ ఫ్రూట్ కొరకే విద్యార్థులకు బహుమతులు

పరవాడ, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం లో యంగ్ ఇండియన్స్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి కరాటే పోటీలలో పరవాడ మండలం వాడపేరుపల్లి ,జాలారిపేట ,సున్నంరిపాలెం గ్రామాలకు చెందిన డ్రాగన్ లయన్స్ కరాటే విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనగా ప్రథమ స్థానంలో 19 మంది, రెండవ స్థానంలో లో 9 మంది, మూడవ స్థానంలో ముగ్గురు విజేతగా నిలిచారు. వీరికి బహుమతులతో పాటు ప్రశంస పత్రాలను కూడా అందజేశారు.ఈ కార్యక్రమంలో కోచ్‌లు యస్ నూకరాజు, ,ఒలిశెట్టి ప్రసాద్, గొర్లె పుష్పారావు , యమ్ తులసిరావు పాల్గొన్నారు.

ఎన్టీపీసీ సింహాద్రి ప్రధాన ద్వారం వద్ద కార్మికులు నిరసన

పరవాడ, (విశాఖ సమాచారమ్): ఎన్టిపిసి సింహాద్రి ప్రధాన ద్వారం వద్ద టిఎన్టియుసి అధ్యక్షులు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు బి ఎస్ యూనియన్ తో కలిసి సోమవారం కార్మికులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ ఎన్టిపీసీ యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని, రకరకాల ఆశలు సృష్టించి కార్మికుల యొక్క ఓటీలను దోచుకుంటున్నారని అట్టి అధికారులను వీడిచి పెట్టేది లేదని అన్నారు. ముఖ్యంగా డస్ట్ అలవెన్స్ పెంచడల, మెడికల్ చెక్ అప్ నిలుపు దల, రంగు రంగులు పాసులు నిలిపివేసి కార్మికులు అందరికీ ఒకే కలర్ పాసులు ఇవ్వాలని, కార్మికులు అందరికి ఐడెంటిటీ కార్డ్ మంజూరు చెయ్యాలన కోవిడ్ లో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. సైన చేర్కున్న కార్మికుల సమస్యలు అన్ని త్వరగా యాజమాన్యం పరిష్కరించాలని, అలా చెయ్యని యెడల నిరసన ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు.

నిరుద్యోగ, యువత సమస్యలు పరిష్కారానికి టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్రలోని నిరుద్యోగుల, యువత సమస్యలు పరిష్కారం కావాలంటే టీడీపీ బలపరిచిన అభ్యర్థి డా వేపాడ చిరంజివి రావుని గెలిపించాలని పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలికులు దాట్ల సుబ్బరాజు , మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికలతో సైకాపా ప్రభుత్వానికీ బుద్ధి చెప్పాలని అన్నారు. సోమవారం అనకాపల్లి పట్టణంలో నున్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ అధ్యక్షతన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ముమ్మిడివరం మాజీ శాసనసభ్యులు,అనకాపల్లి ఎన్నికల పరిశీలికులు దాట్ల సుబ్బరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యావంతులు,టీడీపి అభ్యర్థి డా వేపాడ చిరంజివి రావు మాస్టారుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. 2024ఎన్నికల్లో గెలవడానికి ఈ ఎన్నికలే సెమీ ఫైనల్స్ అని అన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గోవింద సత్యనారాయణ పరిశీలకులు సుబ్బరాజును సత్కరించారు.ఈ కార్యక్రమంలో అనకాపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కొత్తి బాలాజి, మాదంశెట్టి నీల బాబు, కాయల మురళి, బొడ్డేడ జోగి నాయుడు,కొణతాల శ్రీనివాసరావు, పాలారపు త్రినాథ్, సబ్బవరపు గణేష్, అల్ల రామచంద్ర రావు, శంకర్ల పద్మలతా,కొణతాల రత్న కుమారి, దనాల విష్ణు చౌదరి, సిద్ధి రెడ్డి శ్రీనివాసరావు, సిద్ధి రెడ్డి సూర్యనారాయణ, ఎంఎన్ఎన్, కాశి నాయుడు, కర్రి బాబి, కార్యకర్తలు,అభిమానులు, మహిళా నాయకులు, తెలుగు యువత సభ్యులు, క్లస్టర్ యూనిట్ బూత్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

19 న జర్నలిస్టుల ఉగాది సంబరాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ,ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ లు సంయుక్తంగా 19న ఉగాది సంబరాలను ఘనంగా నిర్వహించనున్నట్లు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీను బాబు, నగర అర్బన్ అధ్యక్షులు పి నారాయణలు తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం లోని ఏపీ ఎన్జీవో భవన్లో. అసోసియేషన్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యవర్గం తీసుకున్న నిర్ణయాలను శ్రీనుబాబు, నారాయణలు పాత్రికేయులకు వెల్లడించారు. ఆంధ్ర యూనివర్సిటీ అసెంబ్లీ హాల్ లో ఈ యేడాది ఉగాది సంబరాలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆరోజు ఉదయం అల్పాహారంతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయని. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, కవినమ్మేళనం, పంచాంగ శ్రవణం పండిత సత్కారం నిర్వహిస్తామన్నారు. అంతేకాకుండా హాజరైన జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులకు కోసం. ప్రత్యేక లక్కీ డిప్ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని షడ్రుచులతో కూడిన విందు భోజనం కూడా ఏర్పాటు చేశామన్నారు. కావున ఈ ఉగాది సంబరాల్లో జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు కోరారు.సమావేశం లో జాతీయ కార్య వర్గ సభ్యులు జి.శ్రీనివాసరావు వైస్ ప్రెసిడెంట్, పి ఎస్.ప్రసాద్ రంగభూమం, కోశాధికారి బి.సీతా రామమూర్తి బ్రాడ్ కాస్ట్ అధ్యక్షులు ఇరోతి ఈశ్వర రావు, కార్య వర్గ సభ్యులు ఎం.వి రాజశేఖర్.. శేషు, గరికిన ఈశ్వర రావు, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

జివిఎంసిలో "స్పందన"కు 71 వినతులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జివిఎంసి లో నిర్వహించిన "స్పందన"కు 71 వినతులు వచ్చాయని కమిషనర్ పి రాజాబాబు తెలిపారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో "స్పందన" కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ "స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులు స్వీకరించామని వాటిలో రెండవ జోన్ కు 15, మూడవ జోన్ కు 14, నాల్గవ జోన్ కు 5, ఐదవ జోన్ కు 11, ఆరువ జోనుకు 11, ఏడువ జోన్ కు 1, ఎనిమిదివ జోన్ కు 2, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 12 ఫిర్యాదులు, మొత్తము 71 ఫిర్యాదులు వచ్చయన్నారు. వీటిలో పరిపాలన & అక్కౌంట్స్ కు 2, రెవెన్యూ నకు 8, ప్రజారోగ్యానికి 2, టౌన్ ప్లానింగ్ కు 30, ఇంజనీరింగ్ & హార్టికల్చర్ కు 19, యుసిడికి 10 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిశీలించి ఈ ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

ప్రతివారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో జరుగుతున్న "స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరిస్తున్న వినతులు, సలహాల అంశాలపై ఆయా విభాగాధిపతులు చేపట్టిన చర్యలకు సంబంధించి వివరాలతో కూడిన సమగ్రనివేదిక..., ఆ తరువాత వారం వచ్చే "స్పందన" కార్యక్రమానికి ముందుగా సమర్పించవలసిన వివరాలతో ఆయా విభాగాధిపతులు సిద్ధం చేయాలని అదనపు కమిషనర్ ను ఆదేశించారు. ఆయా వివరాలను తరువాత వారంలో సమర్పించడం వలన నిర్ణీత సమయంలో ఎన్ని సమస్యలు పరిష్కారం అవుతున్నాయో తెలుసుకోవడానికి వీలుగా ఉంటుందని అదనపు కమిషనర్ అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు వై. శ్రీనివాస రావు, డాక్టర్ వి. సన్యాసి రావు, ప్రధాన ఇంజనీరు రవికృష్ణ రాజు, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వాసుదేవ రెడ్డి, సెక్రెటరి పి. సన్యాసయ్య, డిసి(రెవెన్యూ) ఫణిరాం, రీజనల్ హైర్ ఆఫీసర్ సి హెచ్ కృపావాసం, డిపిఓ చంద్రిక, పిఓ(యుసిడి) సూర్యకళ, పర్యవేక్షక ఇంజనీర్లు, టౌన్ ప్లానింగ్, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రానున్న రోజుల్లో చిరుధాన్యాల ప్రాధాన్యత మరింత పెరుగనుంది

శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ తెలిపారు. చిరుధాన్యాల ఆహార పండుగ సందర్భంగా మహిళా శిశు సంక్షేమ, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సమావేశమందిరం వద్ద చిరుధా న్యాల ఆహార ప్రదర్శన నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలక్టర్ స్పందన కార్యక్రమానికి వచ్చిన దరఖాస్తు దారులకు, జిల్లా అధికారులకు చిరుధాన్యాలతో తయారు చేసిన జావ అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో చిరుధాన్యాల ప్రాధాన్యత మరింత పెరుగుతుందన్నారు. చిరుధాన్యాలలో పోషకాలను గుర్తించి అంతర్జాతీయ చిరుధాన్యాల దినోత్సవంగా ప్రకటించడం అభినందనీయమన్నారు. చిరు ధాన్యాలలో లభించే పోషకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. వాటి విలువను ప్రజలకు వివరించాడానికే ఇలాంటి కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు.

కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ అధికారిణి అనంత లక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు గడ్డెమ్మ , జిల్లా కో ఆర్డినేటర్ గ్రీన్ తదితరులు పాల్గొన్నారు.

సమీక్షా సమావేశం నిర్వహించిన కె.కె రాజు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మార్చి 13న జరగనున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఈరోజు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ వైర్మన్ లిక్కి కె.కె రాజు గారులి విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన 17వార్డుల కార్పొరేటర్లు,ఇంచార్జి లు, సచివాలయం కన్వీనర్ లు వారి వారి వార్డుల్లో ప్రతి ఒక్క ఓటరు దగ్గరకు వెళ్లి మన అభ్యర్థి శ్రీ సీతంరాజు సుధాకర్ గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలుపుకు కృషిచేయాలని ఈ సందర్భంగా కోరారు. అలాగే వార్డుల్లో వివిధ రకాల అభివృద్ధి పనుల సంబంధించి సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే మా దృష్టికి తీసుకురావాలని వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే మార్చి 1 తేదీన పెన్షన్ లబ్ధిదారులకు ఆయా అవార్డుల్లో ఉన్న సచివాలయ కన్వీనర్లు,గృహ సారధులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేయాలని ఈ సందర్భంగా కె కె రాజు గారు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలోడిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్ రావు, స్థాండింగ్ కమిటీ మెంబర్ సారి పిల్లి గోవింద్,బర్మత్ అలి, కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు, సాడి పద్మావెడ్డి, ఆళ్ల లీలావతి & శ్రీనివాస్,పి.ఉషశ్రీ,కె.కామేశ్వరి,చల్లా రజిని, కె.వి.యస్ శశకళ,వార్డు అధ్యక్షులు పైడి రమణ,షేక్ జుబేర్, సీనియర్ నాయకులు కిరణ్ రాజు, దేముడు మాస్టర్, బోడెటి కిరణ్, సునీల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

28 న వి.జె.ఎఫ్ ప్రోత్సాహక పోటీలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విశాఖ నగరంలోని జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు కళారంగ ప్రోత్సాహక పోటీలను నిర్వహిస్తున్నట్లు వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీను బాబు పేర్కొన్నారు.

సోమవారము డాబా గార్డెన్స్ వి‌జే‌ఎఫ్ ప్రెస్ క్లబ్ లో మార్చ్ 7 న నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గా నిర్వహించనున్న కార్య క్రమాలు వివరాలు వెల్లడించారు. వాట్సాప్ సాధన ద్వారా ఈనెల 28వ తేదీన మధ్యాహ్నం ఒంటి గంట నుంచి నాలుగు గంటలు సమయంలో నగరంలోని జర్నలిస్టు సోదరుల శ్రీమతి లేదా కుమార్తెలు మాత్రమే తమ ఎంట్రీలను పంపవచ్చునని శ్రీను బాబు తెలిపారు... గీతాలపన రంగవల్లులు విభాగాల్లో ఈ పోటీలు ఉంటాయని శ్రీనుబాబు తెలిపారు. గీతాలాపన పోటీలో 10 నుంచి 15 సంవత్సరాలు లోపు వారిని జూనియర్స్ గాను పదహారేళ్ల పైబడిన వారిని సీనియర్స్ గానూ పరిగణించబడుతుందని తెలిపారు. ఏదైనా చిత్రాల్లోని సాంప్రదాయ గీతాలను ఎంపిక చేసుకుని కేవలం రెండు నిమిషాలు నిడివిగల వీడియోను వాట్సాప్ కు పైన పేర్కొన్న సమయంలో మాత్రమే పంపవలసి ఉంటుంది. జర్నలిస్టు వివరాలను తెలియజేస్తూ పంపవలసి ఉంటుంది. న్యాయ నిర్ణేతలు ఎంపిక చేసిన పదమందికి ఏప్రిల తేదీన పీ జే ఎఫ్ ప్రెస్ క్లబ్ లో జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేదుకల్లో సత్కరించటం జరుగుతుందన్నారు. అదేవిధంగా రంగవల్లుల పోటీలో ఒక తెల్లని పేపరుపై రంగులతో రంగవల్లులను వేసి వాటిని ఫోటో తీసి వాట్సాప్ ద్వారా పైన పేర్కొన్న సమయం తేదీలో పంపించవలసి ఉంటుందని తెలియచేసారు. అయితే ఈ పోటీలో అవసరమైతే ఎంపికైన పదిమంది ఫైనల్స్ పోటీలో కూడా పాల్గొనాల్సి ఉంటుందన్నారు. .వివరాలకు పోటీల కోఆర్డినేటర్ ఆర్. నాగరాజు పట్నాయక్ గానీ పి .వరలక్ష్మిని గాని సంప్రదించవచ్చని తెలిపారు. రెండు పోటీల్లో కూడా పాల్గొనేవారు తప్పనిసరిగా జర్నలిస్టుల కుటుంబ సభ్యులై ఉండాలి. జూనియర్స్ తప్పనిసరిగా వయసును ధ్రువీకరించే పత్రాన్ని జోడించాలి. పాటల పోటీలు ఎంట్రీలను మహిళా ప్రభుత్వ కళాశాల టీచర్ నంబర్ డాక్టర్ కె వి.వేణి ఫోన్ నంబర్ 939 3114901... రంగవల్లులు ఎంట్రీ లకు సంబంధించి విజేఎఫ్ కార్యవర్గ సభ్యురాలు పి. వరలక్ష్మి నంబర్ 9059308958 లలో సంప్ర దించి ఆని కోరారు.. ఈ కార్య క్రమంలో విజేఎఫ్ కార్య దర్శి దాడి రవి కుమార్, ఉపాధ్యక్షులు అర్. నాగరాజ్ పట్నాయక్, కార్య వర్గ సభ్యులు ఇరోతి ఈశ్వర రావు, ఎం ఎస్ ఆర్ ప్రసాద్, డి. గిరి బాబు, శేఖర మంత్రి తదితరులు పాల్గొన్నారు.

స్పందనకు 318 అర్జీలు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యమిస్తోందని స్పందనకు వచ్చే ప్రతి అర్జీని నిర్దేశ గడువులోపు నాణ్యతతో, పూర్తిస్థాయిలో సంతృప్తికరంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్ల అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయ స్పందన సమావేశ మందిరంలో జిల్లాస్థాయి స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్ల.. జాయింట్ కలెక్టరు ఎన్.ఇలక్కియ, డీఆర్వో కె.శ్రీధర్ రెడ్డి, జెడ్పీ సీఈవో ఎస్వీవీ సత్యనారాయణ, కెఎసీఈడీ ఎస్డీసీ కె.మోహరమ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దీఎస్ సునిత, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎస్వీఎస్ సుబ్బలక్ష్మిలతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రభుత్వ నంకైమ పథకాలు, పౌర సరవరా సేవలు, నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు తదితరాలకు సంబంధించి మొత్తం 318 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ స్పందన కార్యక్రమం కింద అందిన అర్జీల పరిష్కారంలో నాణ్యత ప్రధానమైనదని పేర్కొన్నారు. నాణ్యతను పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక కమిటీ పనిచేస్తోందన్నారు. స్పందన పరిష్కార నిబేదికకు అర్జీదారుని సమస్య పరిష్కారానికి సంబంధించిన ఫోటోలను తప్పనిసరిగా జత చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు , కలెక్టరేట్ సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం పట్టణం లో సోమవారం జెపి అపార్ట్మెంట్ ఎదురుగా డి.ఎస్.పి సుభాష్ సాయంత్రం మోటార్ వాహనాలను అలాగే ఆటో వాహనదారును ఆపి మోటారు నడిపే వ్యక్తి నుంచి లైసెన్సులు పత్రాలను హెల్మెట్లు పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో డివిస్పి సుభాష్ మాట్లాడుతూ జిల్లా ఎస్పి విద్యాసాగర్ నాయుడు మరియు అదనపు ఏ ఎస్ పి దిలీప్ కిరణ్ ఆదేశాల మేరకు క్రుష్ణంగా ప్రతి ఆటో డ్రైవర్ దగ్గర్నుంచి గాని మోటర్ బైకులు నడిపే వ్యక్తుల నుంచి గాని పత్రాలను లైసెన్సులను పెండింగ్లో ఉన్న చలానాలను డ్రంక్ అండ్ డ్రైవ్ బంటివి పరిశీలించడం జరిగినది ఆటో వాహనాలను పరిమితికి మించి జనాలు ఎక్కించిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని మద్యం తాగి వాహనాలు నడపరాదని అట్లా ఎవరైనా నడిపితే చట్టపరమైన చర్యలు ఉంటాయని డివిస్పి సుభాష్ తెలిపారు ఈ కార్యక్రమంలో డివిస్పి సుభాష్ ట్రాఫిక్ ఎస్ఐ సీతారాం సిబ్బంది పాల్గొన్నారు.

క్లాప్ వాహన డ్రైవర్స్ పై వేధింపులు ఆపాలి, పీని వత్తిడి తగ్గించాలి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): ఈ సందర్భంగా సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల పీరబాబు మాట్లాడుతూ క్లాప్ వాహన డ్రైవర్స్ సమస్యలు పరిష్కరించాలని నగర పాలక సంస్థ అధికారులను కోరగా తమకు సంబంధం లేదని చెబుతున్నారని తెలిపారు. వాస్తవానికి కాంట్రాక్టు కార్మికుల కష్టనుకూల్స్ ప్రిన్సిపాల్ ఎంప్లాయి గా సంబంధిత అధికారులే స్పందించాలన్నారు. గతంలో చేసిన అందోళన సందర్భంగా అధికారులను, స్వయంభూ కాంట్రాక్టు సంస్థ యాజమాన్యాన్ని కోరిన డిమాండ్స్ నేటికి పరిష్కారం కాలేదన్నారు. డ్రైవర్లకు వారాంతపు సెలవులు అమలు చేయాలని, పబ్లిక్ సెలవులు, క్యాజువల్ లీవులు అమలు చేయాలని, ఇన్సూరెన్స్ చేయించాలని, పి.ఎఫ్.,ఈ.ఎస్.ఐ సక్రమంగా చెల్లించాలని, గుర్తింపు కార్డులు ఇప్పించాలని తదితర డిమాండ్స్ పరిష్కారం చేయాలన్నారు. ఈ నేపథ్యంలో ముందస్తు నోటీసు ను కాంట్రాక్టు సంస్థ లోకల్ ఇంచార్జి కి అందచేసారు. మార్చి 14 లోపు అధికారులు, కాంట్రాక్టు సంస్థ తమ సమస్యల పరిష్కారానికి సానుకులంగా స్పందిస్తారని ఆశిస్తున్నామన్నారు. లేనిపక్షంలో మార్చి 15 నుండి వాహనాలు నిలుపుదల చేసి ఆందోళన చేపట్టాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో ఎం. శివ శంకర్, గంగాధర్, శ్రీనివాస్, నాని బాబు, మూరిబాబు, ఇస్మాయిల్, రాము, భద్ర, విక్టర్, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

స్పందన దరఖాస్తులకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సోమవారం కలెక్టరేట్లో జరిగిన స్పందన కార్యక్రమంలో 268 అర్జీలు ప్రజాదారుల నుండి వచ్చాయి. స్పందన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆమె ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారి సమస్య పరిష్కారం అయ్యే అవకాశం ఉన్నది లేనిది వారికి స్పష్టంగా తెలియజేయాలన్నారు. ఒకవేళ తిరస్కరించినట్లయితే అందుకు గల కారణాన్ని తెలియజేయాలన్నారు. చేనట్లుయితే దరఖాస్తులు పునరాశృతం అవుతాయని చెప్పారు. జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ కూడా ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఆయన దివ్యాంగుల వద్దకు స్వయంగా వెళ్లి అర్జీలు స్వీకరించారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488